


# స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరీశునికి ప్రత్యేక పూజలు

16వ పేజీలో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 06, అక్టోబర్ 2024 16 పేజీలు

## నూతన రెవెన్యూ చట్టం దేశానికి..

# రోల్ మోడల్

### రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నాగార్జునసాగర్ 05 ప్రభాతవార్త

ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులను తీసుకవచ్చి దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకరానున్నామని రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ చట్టంలో తప్పొప్పులను సవరించి అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించి నూతన చట్టాన్ని తీసుకవచ్చేందుకు ఉద్దేశించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ గ్రామంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





2 లో..

## పెరిగిన ధరలతో పండుగపూట..

# పస్తులేనా!

### పేద, మధ్యతరగతి ప్రజలకు తప్పని తిప్పలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనలు చేసి, రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలు అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అడ్డు, అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్ని వర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టిన వ్యాపారులు ఒక వ్యూహం ప్రకారం వస్తువుల కృత్రిమ



2 లో..

## మూటల్లో మూలుగుతున్న..

# బతుకమ్మ చీరలు

### ఏడాదిగా పంపిణీకు నోచుకోని బతుకమ్మ చీరలు

భువనగిరి, ప్రభాతవార్త :

ఏడాది కాలంగా మహిళలకు పంపిణీ చేయాల్సిన బతుకమ్మ చీరలు ప్రభుత్వ కార్యాలయాలలో మూటల్లోనే మూలుగుతున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో నేసిన చీరలు సరిగ్గా ఏడాది కాలం నుంచి ఎన్నికల కోడ్ పుణ్యమా అంటూ ప్రభుత్వ కార్యాలయాలలో మూలుగుతున్న వాటిని పంపినీ చేయకపోవడం కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేకపోతున్నారు. గత సంవత్సరం అక్టోబర్ 4న బతుకమ్మ పండుగను



2 లో..



2 లో..

# ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ

# దేశానికే రోల్ మోడల్‌గా నూతన రెవెన్యూ చట్టం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెచ్చిన 2020 రెవెన్యూ చట్టం, ధరణి వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోన్నారని 2020 చట్టాన్ని అలాగే ధరణిలోని తప్పొప్పులను సవరించేందుకు దేశంలోని అన్ని రెవెన్యూ చట్టాలను పరిశీలించి మేలైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని నూతన రెవెన్యూ చట్టంపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే చట్టం తీసుకరావాలని అలాగే ప్రధాన ప్రతిపక్ష పార్టీల సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోని అతి కొద్ది రోజుల్లోనే నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రజల ముందుకు తీసుకరాబోతున్నామని మంత్రి వెల్లడించారు. తిరుమలగిరి సాగర్‌లో సుమారు 1300 ఎకరాలకు బోగస్ పట్టా పాస్ పుస్తకాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తమ దృష్టికి తీసుకవచ్చారని ప్రభుత్వం పేదలకు మంచి చేయాలన్నదే తపన అని ప్రభుత్వాస్తులన్ని పేదవాడికి చెందాలని పేదవాడికి చెందేలా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు. గతంలో చెప్పినట్లుగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మొదటి విడతన 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇస్తామని మంత్రి ప్రకటించారు. అలాగే గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై గృహ నిర్మాణ శాఖలో ఉన్న హక్కు పత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆ పెండింగ్‌ను క్లియర్ చేసి లబ్ధిదారులందరికి ఆ హక్కు పత్రాలు ఇచ్చేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ మంత్రి కుందురూ జానారెడ్డి మాట్లాడుతూ ధరణితో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ధరణిలోని తప్పులను పాత చట్టంలోని తప్పులను సరి చేసేందుకు తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం సంతోషమని గత రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు నిర్వరామంగా కృషి చేస్తున్నారని తిరుమలగిరి సాగర్‌లోని భూముల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో సైతం గతంలో పట్టాలు ఇచ్చినప్పటికి ధరణిలో నమోదు కాక రుణమాఫీ వంటివి రైతులకు రాలేదని అందువల్ల తిరుమలగిరి సాగర్ మాదిరిగానే అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో సైతం సర్వే నిర్వహించాలని కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి పట్లాలు ఇవ్వాలని కొన్ని చోట్ల రైతులు అటవీ భూముల్లో సేద్యం చేసుకుంటున్న చోట అధికారులు అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయవీర్ మాట్లాడుతూ తిరుమలగిరి సాగర్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ధరణి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి సాగర్‌ని ఎంపిక చేయడం జరిగిందని దీంతో సమస్యలన్ని పరిష్కారం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖాముఖికి హాజరైన నెల్లికల్ గ్రామానికి చెందిన రైతు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ధరణిలో పదేళ్లుగా జరగనిది నూతన ప్రభుత్వం తీసుకరానున్న కొత్త చట్టం వల్ల రెండు నెలల్లో జరగనుందని ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరో రైతు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో రెవెన్యూ, ఫారెస్ట్ పట్టాలతో సమస్యలు ఉండేవని ఇప్పుడు ఈ సమస్యలు పరిష్కారం అవుతున్నందున సంతోషంగా ఉందని తెలిపారు. పెద్ద చెరువు తండాకు చెందిన రైతు రమేష్ మాట్లాడుతూ 60, 70 ఏళ్లుగా తమ భూముల సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు న్యాయం జరుగుతున్నందున సంతోషంగా ఉందన్నారు. మరో రైతు పుణ్యా నాయక్ మాట్లాడుతూ పాత చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకవచ్చేందుకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తమ మండలంలో సర్వే చేసి దాదాపు 90 శాతం సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేసిందని ఇందుకు ధన్యావాదాలు తెలియజేశారు. రైతు ముని నాయక్ మాట్లాడుతూ భూ సమస్యలు ఎక్కువగా కృష్ణపట్టి, తిరుమలగిరి సాగర్‌లోనే ఉన్నాయని గతంలో పట్టాలు ఇచ్చినప్పటికి ధరణి తర్వాత అవి కనిపించడం లేదని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మేదరి ఎల్లమ్మ మాట్లాడుతూ గతంలో తమ భూములకు పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు పట్టాలు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరి సాగర్‌లో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నూతన చట్టం కింద నిర్వహించిన సర్వే వివరాలను భూముల వివరాలను తెలియజేస్తూ మండలం మొత్తంలో 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని 8 గ్రామాలలో భూ సమస్యలు ఉండగా పట్టాల భూములలో సైతం సమస్యలు ఉన్నాయని 8597 ఎకరాలు ప్రభుత్వ భూమి 3400 ఎకరాలు ఫారెస్ట్ భూమి ఉందని మొత్తం 16600 ఎకరాలు రెండు నెలల్లో సర్వే చేయడం జరిగిందని గ్రామసభలు నిర్వహించి ప్రతి సర్వే నెంబర్‌లో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించి తర్వాత గ్రామపంచాయతీలో జాబితాను ప్రదర్శించి వాటిపై ఏదైనా అభ్యంతరాలు వస్తే పరిష్కరించడం జరిగిందని మిస్సింగ్ సర్వే నెంబర్లను స్పష్టంగా రాయడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి కర్ణాటి లింగారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు విస్తృత ప్రచారం చేపట్టాలి**

**వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై సమీక్ష చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** అర్హత గత ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు, నవంబర్ 6లోపు వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యేలా పటిష్ట కార్యచరణ చేపట్టాలని జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కోసం అక్టోబర్ 16,25 తేదిలలో వార్త పత్రికలలో మొదటి, రెండవ రిపబ్లికేషన్ నోటిసులు జారీ చేయడం జరుగుతుందని అర్హులైన ఉపాధ్యాయులు, నవంబర్ 6లోపు ఫారం 19 ద్వారా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కొరకు దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2019 జరిగిన గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా నుండి మొత్తం 3634 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదయ్యారని, ఇందులో 2318 మంది పురుష, 1316 మంది మహిళా ఉపాధ్యాయులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. గతంలో నమోదు చేసుకున్న వారు జరగబోయే ఎన్నికలకు తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. 1నవంబర్ 2024కు ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యాబోదనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు ఓటరుగా నమోదుకావడానికి అర్హులని అదనపు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారుచేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఫారం-19 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్6లోపు సమర్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు.

అర్హులైన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహశీల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్‌గా లేదా సిఈవో తెలంగాణ.ఎన్ఐసి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో అన్‌లైన్ ద్వారా నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మూటల్లోనే మూలుగుతున్న చీరలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పురస్కరించుకుని మహిళలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేయాలని గత ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు సుమారుగా రూ.2,69వేల చీరలను మండల స్థాయిలోని అధికారులకు పంపించారు. కొన్ని మండలాల్లో కొంత మేరకు పంపిణీ చేసినప్పటికి మహిళలకు అందించే బతుకమ్మ చీరల కవర్‌లపై అప్పటి సీఎం ఫోటో ఉండడంతోఎ ఎన్నికల కమీషన్ చీరల పంపిణీకు బ్రేక్‌వేసింది. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలో 421గ్రామపంచాయతీల్లో రేషన్‌కార్డు ఉండి 15యేండ్లు నిండిన ప్రతి మహిళకు 2017వ సంవతర్సరం నుంచి అప్పటి ప్రభుత్వం బతుకమ్మ కానుకలుగా చీరల పంపిణీ చేస్తూ వస్తుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల కోడ్ పుణ్యమా అంటూ మండల కేంద్రాలలోకి చేరిన చీరల పంపిణీ కార్యక్రమానికి బ్రేకులు పడ్డాయి. సరిగ్గా ఏడాది గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలలోనే పంపిణీ చేయకుండా ఆగిపోయిన చీరల మూటలు మున్సిపాలిటీ, మండల పరిషత్, కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. కాగా ఇటీవల చేనేత జౌలిశాఖకు పంపిణీ చేయకుండా తిరిగి చేరిన చీరలను రాష్ట్ర టెక్స్‌టైల్స్ శాఖకు సుమారుగా 13,560 చీరలను పంపించినట్లు సమాచారం. వేలాది చీరలు ప్రభుత్వ కార్యాలయాలలోనే మూలుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోతుండడంతో లక్షల రూపాయలు విలువ చేసే చీరల కట్టలు నిరూపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఆలేరు మున్సిపాలిటీన రాజపేట మండలంలో, మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేయకుండా మిగిలిపోయిన చీరల మూటలు నిరూపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంపిణీ చేయకుండా కార్యాలయంలో నిలిచిపోయిన చీరలను త్వరలో జరగనున్న సద్దుల బతుకమ్మకు ముందు మహిళలకు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# పెరిగిన ధరలతో పండుగ పూట పస్తులేనా

**(మొదటి పేజీ తరువాయి..)**

కొరత సృష్టించి, ఇష్టానుసారంగా ధరలు పెంచుతూ లక్షలు గడిస్తున్నారు. ఏ వస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో అర్థం కావడం లేదు. గత మూడు నాలుగేళ్లుగా వరి ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి. నిల్వ చేద్దామంటే గిడ్డంగులు కూడా సరిపోవడం లేదు. కానీ ప్రస్తుతం బియ్యం ధర మునుపెన్నడూ లేని విధంగా కిలో బియ్యం రూ.60కు చేరింది. ఒక బియ్యం మాత్రమే కాదు పప్పు దినుసులు, మిర్చి, వంటనూనెల ధరలు ఆకాశాన్ని తాకాయి. పేద, మధ్యతరగతి, సామాన్యులు రాబోయే దసరా పండుగ సందర్భంగా కావాల్సిన సరుకులు కొని సంతోషంగా పండుగ జరుపుకోనే స్థితిలో లేరు. ముడి, రిఫైండ్ వంటనూనెలపై కేంద్రం దిగుమతి సుంకాన్ని ఒక్కసారిగా 20 శాతం వరకు పెంచడంతో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పామోలిన్, సోయా, సన్ ఫ్లవర్, సహా వివిధ రకాల నూనెలపై ఈ భారం పడనుంది. వీటి ముడి నూనెలపై ఇప్పటివరకు సుంకం ఉండేది కాదు. ఇప్పుడు సుంకం ఏకంగా 20 శాతం విధించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలపై అధిక బారం పడనుంది. రాష్ట్రంలో ప్రస్తుతం వంటనూనె ధర లీటరుకు రూ.20 నుండి రూ.40 పెరిగింది. అల్లం కిలో 100 నుండి 150 కి, వెల్లులి కిలో 300 నుండి 360, ఎండుమిర్చి కిలో 200 నుండి 230, కందిపప్పు కిలో 150 నుండి 175కి, మినపప్పు కిలో 135కు చేరింది. అలాగే పెసరపప్పు కిలోకు రూ.30, ఉల్లిపాయలు కిలో రూ.60కు చేరింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెరిగే ధరలను నియంత్రించాలని కోరుకుందాం.

# ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన డిఎస్సి 2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన చివరి రోజున కావడంతో జరుగుతున్న తీరును కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయ నియామక ప్రక్రియకి సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, యాదాద్రి భువనగిరి జిల్లాకు 277 పోస్టులు భర్తీ చేయలసి ఉండగా అందుకు గాను 1:3 నిష్పత్తిలో 672 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని, కాగా 627 మంది అభ్యర్థులు మాత్రమే ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి ఆస్తి పన్నులను చెలించని వారి వివారాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

–రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



**బీబీనగర్, అక్టోబర్ 5 పభాతవార్త** బీబీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, లిప్రసి కాలనీ, రంగాపురంతో పాటు బీబీనగర్‌లో గత నాలుగు, ఐదు సం.రాల నుంచి స్వంతంగా ఇల్లు నిర్మాణం చేసుకుని ఇంటి ఆస్థిపన్నును గ్రామ పంచాయతీకి చెల్లించినప్పటికీ వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా ఆఫ్‌లైన్‌లో నమోదు చేయడం సరైంది కాదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. శనివారం బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఇంటి ఆస్థిపన్ను చెల్లించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఉన్నప్పటికీ నమోదు చేయక పోవడం వల్ల అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఇట్టి విషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడుగగా నేను ఈ మధ్యనే వచ్చాను. ఆన్‌లైన్‌లో ఎందుకు నమోదు చేయట్లేదో నాకు తెలయదని చెబుతున్నారని, సిబ్బందిని అడిగితే పై నుంచి చెప్పారు.. అందుకే ఆన్‌లైన్ చేయడం లేదంటున్నారు. దీని వల్ల ఇంటి యజమానులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని వెంటనే ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీస్, దండెబోయిన శ్రీశైలం, కందుల నవీన్, చెంచుల సురేందర్, గొడ్డన్ల స్వప్న, పల్లెపు రాజమ్మ, ముత్యాలమ్మ, దేవేందర్ సింగ్, దున్నపోతుల మల్లమ్మ, దండ్ల లక్ష్మీ, చెట్టబోయిన రేణుక, ఇరగదిండ్ల ఎల్లమ్మ తదితరులున్నారు.

## భవానీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద అన ప్రసాద వితరణ

*చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ వేడుకలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భవానీ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో దొరవారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌లు పాల్గొని అన్న దాన పోషకులు డా॥శ్వేతా ప్రీయాంక -సుదీర్ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్న దాన ప్రసాద వితరణను ప్రారంభించారు. వేడుకల్లో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, భవానీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒరటంగి రాజేందర్‌గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ల సుభాష్ ముదిరాజ్, అధ్యక్షులు ఒరగంటి మహేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రముఖులు బత్తుల విప్లవ్‌కుమార్, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, జంగయ్య, ఊడుగు శ్రీనివాస్, అన్నమోని గోవిందరాజు, గోశిక నరేందర్, మచ్చేదంర్, బొబ్బిళ్ల రాజేందర్, కాలేశ్వర్, ఎర్రసాని సతీస్, ఉత్సవ కమటీ ప్రతినిధులు సందీప్, బొబ్బిళ్ల ఉత్తేజ్, ఒరగంటి వరుణ్, పెద్దగోని వర్షిత్, ఒరగంటి లక్ష్కి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, అక్టోబర్ 5 పభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని హారిక స్కూల్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలుగుల శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీబీనగర్ ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం రాగవాపురంలో ఏర్పాటు చేసిన దురా ్గమాత మండపంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, గడ్డం బాల్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణగౌడ్, పంజాల పెంటయ్య, బెండె ప్రవీణ్, టంటం రఘు, పంజాల శ్రీనివాస్, దండెం ప్రభాకర్, బద్దం వాసుదేవరెడ్డి, సోమ శివకుమార్, ఉప్పలాంచి శ్రీకాంత్, దుర్గా ఉత్సవ కమిటీ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయిత్రి విద్యా సంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రి విద్యా సంస్థల్లో శనివారం బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో ఆకర్షి నీయంగా తయారు చేసిన బతుకమ్మలతో ఆటా.. పాటలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డిలు బతుకమ్మ విశిష్టతలను వివరించారు. వేడుకల్లో డిగ్రీ ప్రిన్సిపల్ చెన్నగోని ఆంజనేయులు, ఇంటర్ ప్రిన్సిపల్ దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి : ఆర్డిఓ అమరేందర్

**బీబీనగర్, అక్టోబర్ 5 పభాతవార్త** కెతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్డ్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని భువనగిరి ఆర్డిఓ అమరేందర్ అన్నారు. డిజిటల్ కార్డు నమోదు ప్రక్రియ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆయన శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలోని సుప్రసిద్ధ పురాతన అక్కన్న మాదన్న ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దండెం ప్రభాకర్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## సారా బట్టీలపై పోలీసుల దాడులు

*గరిడేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని రేగులగడ్డ తండ గ్రామంలో గరిడేపల్లి పోలీసులు,ఆబ్కారీ పోలీసులు సంయుక్తంగా సారా తయారీ కేంద్రాలపై శనివారం దాడులు నిర్వహించారు. రేగులగడ్డ తండా గ్రామంలో నాటు సారా తయారీ కేంద్రంపై దాడి చేసి 8లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. అక్కడే ఉన్న బెల్లం పానకానిన ద్వంసం చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎవరైనా నాటు సారా తయారు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా తయారుచేసినా, అమ్మినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈదాడులలో ఎక్సైజ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారు-స్కూటర్ డీ : ఒకరు మృతి

*చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త*



చౌటుప్పల్ పట్టణ శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పంతంగి గ్రామానికి చెందిన తుర్కపల్లి శంకరయ్య(65) తన స్కూటీపై చౌటుప్పల్ నుంచి పంతంగి గ్రామానికి వెళ్తున్నాడు. పట్టణ శివారులోకి వెళ్లిన సమయంలో అదే వైపు ముందు వెల్తున్న బెలినో కారు రోడ్డు పక్కనే ఆపి కుడి వైపు డోరును ఓపెన్ చేశాడు. అదే సమయంలో కారు వెనుకాలే వచ్చిన స్కూటీ ఒక్క సారిగా తెరిచి ఉన్న కారు డోరును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో శంకరయ్య రోడ్డుపై పడి తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు కలరు. ఈ మేరకు పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతున్నారు.

## సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్, పోలీసుల సంయుక్త దాడులు

– 5 గురి అరెస్ట్, 26 లీటర్ల సారా స్వాధీనం

– 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని మండలాల్లో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మానాయక్‌ల ఆదేశాల మేరకు పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ జిన్న నాగార్జునరెడ్డి శనివారం తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, డిటిఎఫ్‌లకు చెందిన అధికారులు మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో విస్తృత దాడులు నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన భూక్య వీరా ఇంటిలో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం, 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసికేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మేళ్లచెరువు మండలంలో పలు తండాల్లో నిల్వ ఉంచిన బెల్లం పానకంను ధ్వంసం చేశామని తెలిపారు. గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండాకు చెందిన బానోతు కాంతమ్మ, తేజావత్ వెంకటమ్మ ఇండ్ల నుంచి 8 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నేరేడుచర్ల మండలం బూర్గులతండాకుచెందిన మాలోతు లక్ష్మి ఇంటి నుండి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. అలాగే పాలకీడు మండలం కొత్తతండాకు చెందిన గుగులోతు బుజ్జి ఇంటినుండి ఐదున్నర లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు దివ్య, వెన్నెల, జగన్‌మోహన్‌రెడ్డి, సివిల్ ఎస్ఐలు అంతిరెడ్డి, రవీందర్, నరేష్, లక్ష్మినర్సింహ, సిబ్బంది నాగయ్య, జయరాజ్, రవి, ధనుంజయ్, నాగమణి, బాలు, స్వాతి, నవీన్‌లు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

కోదాడ ప్రభాతవార్త:



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాఉల శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ ఉత్సవాలలో అమ్మవారు రూపాలైనటువంటి తొమ్మిది అవతారాలను విద్యార్థినులు ధరించి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. విద్యార్థినులు స్వయంగా బతుకమ్మలను పేర్చడం, తెలంగాణ సంస్కృతికి నిదర్శనం అని, ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ చరవాణి ద్వారా అభినందించారు. బతుకమ్మ ఆట-పాటలతో కళాశాల ప్రాంగణం మర్మోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ, మహిళలు స్రవంతి, లక్ష్మి, సరిత, హిమబిందు, లావణ్య, ప్రత్యుష, జ్యోతి, ప్రియాంక, రమ్య, ఝాన్సీ, సుప్రియ, మమత, శ్రీవిద్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుంది

కోదాడ ప్రభాతవార్త:



ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుందని, సర్వేజనా ఫౌండేసన్ వ్యవస్థాపకులు బండారు కవిత అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నయా నగర్‌లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానానికి దాతగా నిలిచి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రులు ఆధ్యాత్మికతను ప్రతీకలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, ముందస్తుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్న నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, బండారు అమరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, నయా నగర్ దుర్గామాత, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

నడిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో శరన్నవరాత్రి వేడుకలు శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడవ రోజు దుర్గామాత అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, తదితర గ్రామాలలో దేవీ నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృఫకు పాత్రులయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త :

నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణమండపానికి దాత ముందుకు వచ్చి శనివారం సిమెంట్ విరాళంగా ప్రకటించారు. కోదాడకు చెందిన శాంతి బుక్ కాంప్లెక్స్ నిర్వహకులు గెల్లి చక్రధర్‌రావు కుటుంబసభ్యులు 50 బస్తాల సిమెంట్‌ను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ అద్యక్షుడు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణమండప నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు.

## నష్టపరిహారం మంజూరులో నిర్లక్ష్యం

నడిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త :

వర్షాలకు వరదలకు వరిపొలాలు దెబ్బతినగా నేటికి నష్టపరిహారం మంజూరు చేయలేదని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నెల రోజులు గడిచినా నేటికి పరిహారం ఇవ్వలేదని అన్నారు .రైతు భరోసా కూడా ఈ వానాకాలంలో అమలు చేయలేదని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ షరతులు లేకుండా అమలు చేయాలని కోరారు. ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి నేటికి ఇవ్వలేదని అన్నారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. వెంటనేనష్టపరిహారం మంజూరు చేయాలని సతీష్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

మునగాల ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమిక కొన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బి.భరత్ బాబు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తుల సహకారం విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉన్నట్లయితేనే విద్యార్థుల సంఖ్య పెంచేందుకు దోహదపడుతుందన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రాథమిక విద్య విద్యార్థికి తొలిమెట్టన్నారు. మాతృభాషతో కూడిన ప్రాతమిక విద్యా భోదన ప్రభుత్వ బడుల్లోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

## అన్నపూర్న దేవి అవతారంలో అమ్మవారు

మునగాల ప్రభాతవార్త:



అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తొమ్మిది రోజులపాటు భక్తులకు అమ్మవారు వివిధ రూపాల్లో అలంకారణలతో దర్శనమిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ప్రతిష్టాత్మకంగా పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ దేవర వెంకటరెడ్డి, ఎలక ప్రతాప్ రెడ్డి, ఎలక నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త



సోమాజిగూడలోని ఓ ప్రైవేటు ఆస ్పత్రిలో జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌ను పరామర్శించడానికి వెళ్ళిన నల్లగొండ జిల్లా మాజి మంత్రి జగదీష్ రెడ్డిపై హాస్పిటల్ సిబ్బంది ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజి గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు.గత 10 సంవత్సరాలు మంత్రిగా సేవలందించిన ఆయనపై హాస్పిటల్ సిబ్బంది చేసిన దాడిని పరిగణలోకి తీసుకుని బాధ్యులను వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.రేవంత్ సర్కార్‌లో సామాన్య ప్రజలు, జర్నలిస్టుల పైనే కాకుండా ప్రజాప్రతినిధుల పైన కూడా దాడులు జరుగుతుండడం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిన విషయం స్పష్టంగా కనిపిస్తుందని , ఇలాంటి సంఘటనలను మరలా పునరావృతం కాకుండా చూడాలని, బాధ్యులపై పోసులు కఠిన చర్యలు తీఉకోవాలని కోరారు.

## కోదాడ వార్త



## ఘనంగా వెంకటస్వామి జయంతి

నడిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ, మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, వెంకటస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదల తరుపున వెంకటస్వామి ఎంతగానో పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ గోపాలకృష్ణ, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నడిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త :



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు ఖృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి భానునాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఇంటర్ మీడియట్ ఇంటర్ మీడియట్ దశ విద్యార్థులకు చాలా కీలకమైనదని అన్నారు. ఇంటర్ స్థాయిలోనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులంతా రోజు కళాశాలకు హాజరై లెక్చరర్‌లు బోధించే పాఠ్యాంశాలను వినాలని, వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌నాయక్, లెక్చరర్‌లు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్, శ్రీనివాస్, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరాంపురంలో వెంచర్ పర్మిషన్ల పరిశీలన

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకటరాంపురంలో పర్మిషన్ దరఖాస్తులు చేసుకున్న స్థలాలను తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని వెంచర్లను వాటి యొక్క పరిమితులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. దరఖాస్తులు చేసుకున్న వారు పరిశీలన సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఉన్నట్లయితేనే వెంచర్ పర్మిషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. వారివెంట ఆర్ఐ రామారావు, కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయులు మహమ్మద్ గౌస్ మోహియుద్దీన్ మృతి

*జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

జనగామ పట్టణ ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ సభ్యుడు, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ మహమ్మద్ గౌస్ మోహియుద్దీన్ (72) మృతిచెందారు. కొద్దిరోజులుగా అస్వస్థతతో ఉన్న గౌస్ మోహియుద్దీన్ శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. వారి పార్థివదేహంను జనగామ బాలాజీ నగర్‌లోని వారి స్వగృహానికి తీసుకరాగా బంధుమిత్రులు, స్నేహితులు అంతిమంగా సందర్శించి నివాళులర్పించారు. కాగా, ప్రస్తుతం గౌస్ మోహియుద్దీన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. ఇవాన్ డగ్లస్ ఎయిడెడ్ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేసి ముందస్తు పదవీ విరమణ చేసిన గౌస్ మోహియుద్దీన్ పట్టణంలో రెండు దశాబ్దాల క్రితం చైతన్య జూనియర్ కళాశాల స్థాపించి విద్యారంగంలో సేవచేశారు. గౌస్ మోహియుద్దీన్‌కు భార్య ఖమరున్నీస, కుమారులు మహమ్మద్ గయాస్, ఆవేస్, సజ్జాద్, కుమార్తెలు ఫరహత్, డా.మున్నవర్ ఉన్నారు. జనగామ పట్టణంలో అందరివాడుగా మెదలిన గౌస్ మోహియుద్దీన్ మృతిపట్ల పలువురు విచారం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య, ఎన్.సుధాకర్



రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు, కొత్తపల్లి జాన్‌బన్నీ, రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా.డి.లవకుమార్‌రెడ్డి, జిల్లా చైర్మన్లు పి.హరికిషన్‌రెడ్డి, ఆర్.రమణారెడ్డి, రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.సుధాకర్, విద్యాసంస్థల నాయకులు ఇ.ప్రభాకర్‌రెడ్డి, చిర్రా ఉపేందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు వి.ప్రసాదరావు, ఏ.బిక్షపతి, పురప్రముఖులు జె.సోమిరెడ్డి, పజ్జూరి లక్ష్మినర్సయ్య, దస్తగిరి, అబ్దుల్లా, జమాల్‌షరీఫ్, అల్లాడి ప్రభాకర్‌రావు, రవీందర్, ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని నివారిస్తేనే ప్రజారోగ్యం మెరుగుపడుతుంది

*చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త*



మన చుట్టూ ఉన్నటువంటి పారిశుధ్యాన్ని నివారిస్తే ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని వైద్యాధికారి డా.సరోజ అన్నారు. మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహంచారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అంటూ వ్యాదులను దూరంగా ఉండవచ్చని ఇంటి చుట్టు ఉన్న పరివుభ్రత పట్ల నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే దోమలు వృద్ధి చెంది జ్వర పీడితులు పెరుగుతున్నారని అన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలను చైన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, ఎంఎల్‌హెచ్‌పి డా.భవాని, సిహెచ్‌వో భద్రయ్య, ఎంపివో శ్రీధర్, రాజు, హెల్త్ సూపర్‌వైజర్ కీర్య, వైద్య సిబ్బంది క్రాంతి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ఉప్పరపల్లిలో దోమల మందు పిచికారి....:** ఇటీవల డెంగ్యూ వ్యాధితో విద్యార్థిని మృతిచెందిన నేపథ్యంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలోని మురికి గుంతలలో కూడా దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, వైద్య సిబ్బంది వెంకట్‌రెడ్డి, రమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు పూజలు

*నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త*



పట్టణంలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారికి మూడో రోజు అత్యంత వైభవంగా అన్నపూర్ణదేవి అవతారంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్‌శర్మ, అయ్యగారిచే జరిపించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టశ్వర్యాలతో పాడిపంటలతో సు:ఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, ఆదర్‌సండే రమాదేవి, కోల పద్మ, రావిళ్ల పద్మజా, ఉదయగిరి లక్ష్మి, వేముల సునిత, శ్రీరాముల స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, శేర్ల శ్రీనివాస్, పైడిమల్ల స్వాతి, నరేష్, ఇప్ప గణేష్, వాకాటి సాదుల్లా, లక్క అభిరామ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

*నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త*



పిడిఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం స్థానిక నర్సంపేట డఫోడెల్ స్కూల్లో పీడిఎస్‌యూ 50 వసంతాల సందర్భంగా ప్రస్తుతం, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ అద్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా పిడిఎస్‌యు మాజీ నాయకులు, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మహబూబాలి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి జంపాల ఆధ్వర్యంలో పిడిఎస్‌యు నిర్మాణం పురుడు పోసుకొని ఆనాటి నుండి నేటి వరకు 50 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగింది. పిడిఎస్‌యు చైతన్యాన్ని ప్రశ్నించే తత్వాన్ని శాస్త్రీయతను పోరాటాన్ని నేర్పారు. అణగారిన వర్గాల నుండి బలహీన వర్గాల వరకు పోరాటం ద్వారా చేయూత అందించిన ఘనత పిడిఎస్‌యు కుందని వారన్నారు. ఆకలి అయితే పోరాడమంది తిరగబడమంది పిడికిళ్ళు ఎంత మంది అలాంటి రోజులు నుండి ఈ రోజు బిజెపి పిఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులను ఎండ కట్టడంలో జార్జిరెడ్డి జంపాల శ్రీపాద శ్రీహరి కోల శంకర్ దుస్స చేరాలు, రంగవల్లి, లాంటి ఎంతో మంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఘనత పీడిఎస్‌సి నాయకులకుందని వారు అన్నారు. ఇలాంటి కార్పొరేట్ వ్యవస్థలకు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించే సందర్భం వచ్చిందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి కోటేశ్వర్లు, పూర్వ పిడిఎస్‌యు విద్యార్థి నాయకులు ఎలకంటి రాజేందర్, తోటకూరు రాజు, కొండ వెంకన్న, లవకుమార్, రత్నం రంజిత్, అభి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నకుంటతండాలో కార్టర్ సర్చ్

*చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త*



చెన్నారావు పేట మండలంలోని రామన్న కుంటతండాలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కార్టన్ సర్చ్ నిర్వహించారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది పోలీస్ సిబ్బందితో తండాలో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. అనుమానస్పదంగా కనిపించిన వాహనాలను ఆపి సంబంధిత దృవపత్రాలను పరిశీలించారు. ఇట్టి కార్డెన్ సర్చ్‌లో 30 లీటర్ల గుడుంబా 1100 లీటర్ల జగ్గరీ వాష్, 3బ్యాగ్స్ షుటర్, 10 కేజీల బెల్లంను స్వాధీన పరుచుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. కాగా ఇందులో పాల్గొన్న నెక్కొండ సిఐ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. దృవీకరణ పత్రాలు లేని వాటిని సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు. అలాగే చెడు వ్యవసానలకు దూరంగా ఉండలన్నారు. ముఖ్యంగా గుడుంబా విక్రయించడం నేరమన్నారు. అలాగే ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతి భద్రతలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కుంకుమలతో కుంకుమార్చనలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



శ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో నెలకొల్పబడిన వివిధ అమ్మవారి మంటపాలలో శుక్రవారం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు నిర్వహించారు.పట్టణంలోని పదమూడవ వార్డులో నెలకొల్పిన అమ్మవారి మండపంలో అర్చకులు మరియు నిర్వహణ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు.దేవి నామాలను స్మరిస్తూ కుంకుమతో గౌరమ్మను పూజిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలలో పాల్గొన్నారు. అనంతరం భజనలు మరియు కీర్తనలతో మంగళహారతులు ఇచ్చారు.తీర్థ ప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.ప్రతి రోజు అమ్మవారి సన్నిధిలో అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇంతటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఆర్థికంగా హార్థికంగా సహాయసహకారాలను అందిస్తున్న దాతలు, అదేవిధంగా అన్ని కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేస్తున్న భక్తులకు కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమాలలో అర్చకులు, కమిటి సభ్యులు, భక్తులు , భవాని మాలాధరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



పట్టణకేంద్రంలోని సమ్మక్క సారక్క దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అశోక్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకములు, హోమములను ఘనంగా నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుర్జ రామచంద్రం, అండాలు, బొజ్జ క్రాంతి గణేష్, అరవిందు, దినేష్ చారి, గుజ్జ రాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా యూత్, స్పోర్ట్స్, టూరిజంశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన మాజీ కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి వారుపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, డీఏవో రామారావునాయక్, బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా చేనేత, జౌళీశాఖ అధికారిణి చౌడేశ్వరి, డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన సత్ర అభివృద్ధికి దాతలు సహకరించాలి

**మఠంపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న మున్నూరు కాపు అన్నదాన సత్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరుసహకరించాలని సత్ర కమిటి కన్వీనర్ తోట వెంకయ్య నాయుడు, గౌరవ సలహాదారులు ఆకుల రాము అన్నారు. శనివారం అన్నదాన సత్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్రం భోజనాలకు చుట్టూ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయడం కోసం మేళ్లచెరువు గ్రామానికి చెందిన దక్క శ్రీహరి కోటేశ్వరమ్మ దవతులు రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని సత్ర కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సత్ర కమిటి వారు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దక్క బ్రహ్మరావు, అన్నపూర్ణ, దక్క నాగేశ్వరరావు, లక్ష్మి, త్రివేణి, మట్టపల్లి మాజీ సర్పంచ్ కనగాల శ్రీనివాసరావు, కమిటి స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్యకల్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీలక్ష్మి నరసింహస్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమంను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూర్రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరమేశుని సన్నిధిలో పార్వతమ్మ పూజలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

పరమేశ్వరుని సన్నిధిలో కొలువైఉన్న శివశక్తి శక్తి స్వరూపిణి శ్రీ పార్వతీ దేవి శక్తి స్వరూపిణిగా నవవావతారాలలో మానవాళి రక్షణకు కదిలిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక ఉన్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న పార్వతీదేవి సన్నిధిలో ప్రతి రోజు అమ్మవారిని వివిధ రూపాలలో కొలుస్తు న్నారు భక్తులు.ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో అమ్మవారిని ప్రతి రోజులు పరి పరి విధాలుగా పూజిస్తూ భజనలు, కీర్తనలతో అమ్మవారిని కొలుచుకుంటున్నారు.నార్కట్‌పల్లి పట్టణ మహిళలు ప్రతి రోజు ఉదయాన్నే అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చు కుంటున్నారు. కార్యక్రమంలో కళ్యాణి, దూదిమెట్ల స్రవంతి, పద్మ, నర్సమ్మ,రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డును తీసుకరావాలి : పర్నె

**చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త**

సనాతన ధర్మ పరిరక్షణ కోసం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యేక బోర్డును తీసుకరావాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి అన్నారు. అంకిరెడ్డి గూడెంలో శ్రీ భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి సమకూర్చిన ముక్కు పుడుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, జనసేన పార్టీ నాయకులు, యూత్ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన కోమటిరెడ్డి సోదరులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి లక్ష్మమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా శనివారం రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే, మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డిలు ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కోమటిరెడ్డి సోదరుల చిన్నాన్న భార్య అకాల మరణం చెందడం పట్ల వారు తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు.అనంతరం ఆమె అంతిమ యాత్రలో పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దైద రవీందర్ , మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి ఎంపిపి పబ్బతి వెంకట్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భరత్ గౌడ్, ధర్మయ్య, చెరుకు సైదులు, నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వెస్ట్‌జోన్ ప్రీఆర్డీ ఎంపికలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి పసుపుల అధ్యక్షతన వెస్ట్‌జోన్ ప్రీఆర్డీ ఎంపికలను శనివారం నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థు లు అధిక సంఖ్యలో ఎంపికలు పాల్గొనగా హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ , నరసింహ, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆఫీస్ ఇంచార్జ్ సంజయ్‌లు విద్యార్థులకు పలు సూచనలను అందించిన అనంతరం పలు అంశాలలో పోటీలు నిర్వహించి ఎంపికలను చేపట్టారు.ఎంపికైన విద్యార్థులు మహారాష్ట్రలోని జనగాంలోని విశ్వవిద్యాలయంలో నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఎంపికలకు సంబంధించిన ప్రక్రియను హైదరాబాదులోని రిజనల్ డైరెక్టరేట్ స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసులో పూర్తి చేసి తుది ఫలితాలను వెల్లడిస్తారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**రామన్నపేట, అక్టోబరు5 ప్రభాతవార్త**



మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మేకల నరేష్ (38) గత ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండగా గ్రామం దగ్గరలో ఉన్న నెలపట్లలోని ఆర్.ఎం.పి వైద్యున్ని సంప్రదించి మందులను వాడుతున్నాడు. అయినా తగ్గకపోవడంతో శనివారం నరేష్‌కు ఫిట్స్ రావడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అప్పటికే అతను మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధృవీకరించినట్లు ఈ విషయంపై తమకు పలు అనుమానాలు ఉన్నట్లు మృతుని భార్య మేకల అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్.. వ్యక్తి మృతి

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక సాయిబాబా గుడి దగ్గర బైపాస్ రోడ్‌లో ప్రమాదం సంఘటన చోటుచేసుకుంది. తమ్ముడి హరి గణేష్ తన ద్విచక్ర వాహనంలో హైదరాబాద్ వైపు వెళ్లేందుకు రోడ్డు క్రాస్ అవుతున్న క్రమంలో గరుడ ఎక్స్‌ప్రెస్ బస్సు ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో హరి గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై రజినీకార్ తెలిపారు.

# అదుపు తప్పి సాగర్ ఎడమకాలువలో పడిన ద్విచక్రవాహనం

## -ప్రాణాలతో బయపడిన భర్త..భార్య గల్లంతు

**వేములపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



మరికొద్ది సేపట్లో ఇంటికి చేరుకోనున్న దంపతులపై విధి వెంటాడింది. .ప్రమాద వశాత్తు ద్విచక్రవాహనంఅదుపు తప్పి సాగర్ ఎడమ కాలువలో పడిపోవడంతో..నీటి ప్రవాహ ఉధృతికి భార్య కొట్టుకపోగా..భర్త ప్రాణాలతో బయపడ్డ ఘటన శనివారం వేములపల్లి మండలం కామేపల్లి శివారులో చోటు చేసుకుంది. వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు, స్థానికులుతెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం అమనల్లు గ్రామపంచాయతీ పరిధిలోని రావురిగూడెం గ్రామానికి చెందిన పేరబోయినసైదులు, అనూష దంపతులు. అనూష అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తుండగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు పాములపాడ్‌కు దంపతులుఇరువురు ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కామేపల్లి, రావులపెంట గ్రామాల మధ్యనున్న బ్రిడ్జి ఎక్కుతుండగా ద్విచక్రవాహనంఅదుపు తప్పి సాగర్ కాలువలో పడిపోగా, సైదులుకు ఈత రావడంతో ఎలాగోలా ఒడ్డుకు చేరుకోగా, అనూష మాత్రం నీటి ప్రవాహ ఉధృతికినీటమునిగి గల్లంతైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలంపు చర్యలు చేపట్టారు.వారికి ఇరువురు సంతానం ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**మఠంపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త**



అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలుంటాయని మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం నుండి మట్టపల్లికి ఇసుక అక్రమం గా తరలిస్తున్న ఎటిఎస్ 29 టిబి 6677 లారీని పట్టుబడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు !

## పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** వానకాలం సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న ప్రాంతం లో పెరిగిన జట్లు, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి చదును చేయించాలని ఆయన పిఏసిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడు పిఏసిఎస్ పరిధిలోని గ్రామాల రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన మౌలిక



వసతులను కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, నాయకులు అంతటి నర్సింహగౌడ్, మారగోని యాదయ్య, గోలి గణేష్, రైతులు అరూరి నర్సింహ, దేశగోని యాదయ్య, బైకాని మహేష్, గోలి అరవింద్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవిగా లక్ష్మిదేవమ్మ మారెమ్మ అమ్మవార్లు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మిదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మూడో రోజైన శనివారం కాషాయ రంగు వస్త్రాలంకరణలో అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురి దాతల సహకారంతో నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని సాయి సేవా సమితి సభ్యులు వితరణ చేశారు. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆదఆరం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని పెద్దలు



చెప్పారని, అమ్మవారిని అన్నపూర్ణదేవిగా పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌సిద్ధి సిద్ధిస్తాయని, ఆకలిదప్పులు లాంటి బాధలు ఉండవని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో బొగిగె అంజయ్య, చెరుకు రామలింగం, గరిషె శేఖర్ (చిట్టిబాబు), కొయగూర శ్రీనివాస్, చిట్టిపోలు రాజశేఖర్, అత్తెలి నర్సమ్మ, విఘ్నేష్, సాయి, ప్రణయ్, నరేష్, తరుణ్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డి మృతికి సిపిఎం నాయకులు నివాళి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పైళ్ళ చిన్న నర్సి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆగ్రామ సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి నివాసానికి వెళ్లి నర్సి రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఆపార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, నాయకులు నెల్లికంటి నర్సింహ, పంది నరేష్, నాతి వెంకటరామయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, దేశబోయిన లింగస్వామి, ఏరుకొండ బసవయ్య, అరూరి నరసింహ, పాపిరెడ్డి, గడ్డం నర్సి రెడ్డి, చిరబోయిన లింగయ్య తదితరులు ఉన్నారు.

# భక్తులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని దసరా గుడి శ్రీశ్రీశ్రీ దేవీ శరన్నవరాత్ర ఇఉత్సవాలలో భాగంగా ప్రతి నిత్యం అమ్మవారిని వివిధ అలంకారాలలో పూజిస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు కమిటి సభ్యులు మరియు భక్తులు. పూజాది కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పూజా కార్యక్రమాల అనంతరం స్థానికులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, పెద్దింటి అనిల్ రెడ్డి, ఐతరాజు వెంకన్న, మండల యువజన నాయకులు బకరం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



ఔరవాణి గ్రామానికి చెందిన కొడతల నరసింహ భార్య అనారోగ్యంతో హఠాన్మరణం చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల చేత వారి కుటుంబానికి అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన బాల వాదిరాజ్ యూత్ కమిటి సభ్యులు వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమాలలో జక్కల పరమేశ్, కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*

కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి జగన్మాత తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించే పవిత్రమైన దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలను మండలంలో అన్ని గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నార్కట్‌పల్లి శివారులో చింతల్ వద్ద భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న ముగ్గురు అమ్మల క్షేత్రం అమ్మలకోవెలలో అమ్మవారి ఆలయంలో కొలువైఉన్న శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో



శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు వివిధ అలంకారాలలో దర్శనమిచ్చే అమ్మవారికి ఉదయం సాయంకాలం నిత్యపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి పూజలలో పాల్గొని అమ కొర్కెలు తీరిన వారు తమ మొక్కులను తీర్చుకుంటున్నారు.




# మురుగుమోరీని రిపేరు చేయాలని వినతి

*రామన్నపేట, అక్టోబరు5 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పెద్దమసీదు వద్ద ఉన్న మురుగునీటి మోరీని రిపేరు చేయించాలని కోరుతూ కాలనీవాసులు శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ గత సంవత్సరం మోరీని రిపేరు చేపిస్తామని చెప్పి అక్కడే ఉన్న మ్యాన్‌హోల్‌ను కూడా తెరవడంతో పలువురు ప్రయాణికులు అది గమనించకుండా ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడ్డారని, ఇదే కాకుండా కాలనీలో తీవ్ర దుర్గంధంతో



ప్రజలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు దాపురించాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఈ మోరీకి మరమ్మత్తులు చేపట్టాలని విజప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి హరిబాబు, వీరేషం, నర్సింహ, ఎ.అంజయ్య, వావిల్ల సంతోష్ సాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) బలపడాలి- పెద్దులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*




రైతులు, కార్మికులు, కష్టజీవులు, సబ్బండ వర్గాల సమస్యల పరాష్కారానికి కమ్యూనిస్టులు బలపడటమే ముఖ్యమని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. మండలంలోని షాపల్లి గ్రామంలో నిర్వహించిన శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పేదల, కార్మికుల కష్టాలు తీరాలంటే కమ్యూనిస్టులు బలపడాల్సిన అవసరం ఎంతగానో ఉందని , గ్రామంలో కరువుభాయి కుంట నుండి షాపల్లి ఊరచెరువు వరకు కాలువ మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చశ్త్రారు. సాపల్లి నుండి ఈతులూరు వరకు బీటి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, అలుగు నుండి చిప్పలపల్లికి బాట వెయ్యాలని అధికారుల పాలన వచ్చిన తరువాత గ్రామాలలో వీధిలైట్లు డ్రైనేజీ పారిశుద్ధ్యంసమస్య పేరుకుపోయిందని అన్నారు. శాఖ మహాసభ నూతన కార్యదర్శిగా ఎన్నికైన కట్ట రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నన్నూరి వెంకన్న, మిడిదొడ్డి నరసింహ, అక్కెనెపల్లి అంజయ్య, మాంద్ర లక్ష్మయ్యబోసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మిణికి నివాళులు అర్పించిన మాజి జడ్‌పిటిసి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త** కామినేని ఆస్పత్రికి చెందని వైద్యులు కోనూరి రవికుమార్ సతీ మణి రుక్మిణి దశధినకర్మకు హాజరయిన మాజి జడ్ పిటిసి దూదిమెట్ల సత్తయ్య



ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యేకు నిరసనగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు

## పోలీస్ స్టేషన్ ముందు ధర్నా రాస్తారోకో

*నూతనకల్,5అక్టోబర్,ప్రభాతవార్త:*

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గంలో చేస్తున్న పనితీరు ,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల పట్ల ప్రవర్తిస్తున్న పద్ధతి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అటు మండలాల్లో ,ఇటు గ్రామాల్లో నిల బెట్టే అభ్యర్థుల విషయమై పోతున్న ఒంటెద్దుపోకడ నచ్చని కాంగ్రెస్ సీనియర్ నాయకులంతా ఏకమై దగాపడ్డ కాంగ్రెస్ నాయ కుల ్లారా కదలిరండి అనే పేరుతో డిసిసి ఉపాధ్యక్షులు యోగానందచారి ఆధ ్వర్యంలో జాజిరెడ్డిగూడెం మండల కేం



దంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశ విషయం తెలుసుకున్న పోలీసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం,తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేల్పుల రమేష్ ,బ్లాక్ కాంగ్రె ఉపాధ్యక్షులు నరసింగ శ్రీనివాస్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నజీర్ గౌడ్‌లను శనివారం తెల్లవారుజామున పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నూతనకల్ మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దీంతో భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వ అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను వెం టనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మా ట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను అ రెస్టు చేయించడం ఎమ్మెల్యే సాం ేలకే సాధ్యమం యంద ని,అధికార పార్టీ ఎమ్మెల్యేనే అది . కార పార్టీ నాయకులను అరెస్టు చేయించడం ఎంటని ప్రశ్ న్ంచ ారు.ఎమ్మెల్యే తన తీరు మా ర్చుకోకపోతే సీనియర్ నా యక ులతంతా ఏ కమై ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్ వెంక ట్ొండ్డి,ఎ ంపి చామల కిరణ్క ుమార్‌రెడ్డి,మాజి మంత్రి దామోద ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళతామని తెలిపార ు.అనంతరం సొంత పూచికత్తుపై అరెస్టుచ ేసినవారిని విడుదల చేయించారు ఈ కార్యక్రమంలో జా జిరెడ్డిగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ఎస్‌యుఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

## -ఇందిరిమ్మకాలనీలో అన్నదానం

*మిర్యాలగూడ, అక్టోబర్ 5 ప్రభాతవార్త*

దేవిశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)పట్టణంలోని 6వ వార్డు ఇంది రమ్మక ాలనీల ో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డితో కలిసి అమ్మవారికి పూలమాల సమర్పించిన అనంతరం అయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను కమిటి అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. దాసరి భీమేష్‌శ్రావణి దంపతుల సహకారంతో సుమారు 15మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి అంబటి వెంకటకృష్ణ, అమ్మవారి కమిటి అధ్యక్షులు మల్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కమిటి సభ్యులు అంజి,వంగాల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగరాజు, ఉపేందర్, శశికళ, శ్రీదేవి, దోమపల్లి లక్ష్మి, వేమలత, కృష్ణ, చంద్రశేఖర్, పల్లా శ్రీను, తూకారం,వనజా, ధనలక్ష్మి,



వి.శ్రీనివాస్‌రెడ్డి, కోటి, సైదులు, రెబెల్లే సైదులు,కాంగ్రెస్ యూత్ నాయకులు నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణం హమాన్‌పేటలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ అన్నప్రసాదం చేయడం అభినందనీయమన్నారు.

# ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందాలి

*మేళ్లచెరువు అక్టోబర్ 5 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-24 ఆర్థిక సంవత్సరం జరిగిన రూ.2 కోట్ల13 లక్షల పనులపై సామజిక తనిఖీ (సోషల్ ఆడిట ్) ప్రజావేదిక సభ జరిగింది. ఈ సభలో ప్రోసీడింగ్ ఆఫీసర్, అడిషనల్ డీఆర్డీవో, డిప్యూటి సీఈవో శిరీష మాట్లాడుతూ ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందాలని, నిరుపేద కూలీల కుటుంబాలు అభివృద్ధి చెందాలని కోరారు. వన మహోత్సవం కార్యక్రమాల్లో నాటిన మొక్కలను శ్రద్దగా పెంచాలనా ్నరు. మండల అభివృద్ధి కోసం ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 14 గ్రామ పంచాయితీల్లో జరిగిన రూ.2 కోట్ల 13 లక్షల పనులను వివరించారు. ఉపాధి హామీ నిదులను దుర్వినియోగం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.ఈ సభలో విజిలెన్స్ అధికారులు లింగారెడ్డి, ఆశారాణి, అంబుస్వాన్ లచ్చీరాంనాయక్, ఎంపిడివో ఖాజా అజ ్గర్ అలీ, ఏపివో కన్నెకంటి శైలజ, ఎంపివో తిరునగరు గోపి, ఎస్ఆర్‌పి మొగులోజు సాంబశివాచారి, అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవా రెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీదు,



రామకృష్ణ,వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖరరెడ్డి, రాజు, సత్యనారాయణ, యాకలక్ష్మి, శ్రీనివాస్, రాఘవేందర్, జైహింద్, యాకయ ్య, ముఖేష్, శ్రీనివాసరావు, ఆంజనేయులు, తేజ శ్రీ, మాధురి, లక్ష్మి, కవిత, సందీప్‌రెడ్డి, కృష్ణవేణి, అశ్విని, రాంబాబు, కృష్ణతోపాటు అన్ని గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ఉపాది హామీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో 14 గ్రామ ప ంచాయితీల ప్రజలు, ఉపాది హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా మహా అన్నదానం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం దుర్గా కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నపూర్ణ మాత అవతారం సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మండలగురు స్వామి, బొబ్బల మల్లారెడ్డి, అనసూయ కుమారుడు జయపాల్ పావని రెడ్డి, గంగపురం వెంకటేష్, దోర్నాల గణేష్, పగిడిమర్రి రాజు, శెట్టి శ్రీనివాస్, తండ కిషన్, కర్నాటి చందు, బుడిగే లింగం, కొమ్ము శ్యాము, ఆకుల రాజు, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కీతవారిగూడెంను మండల కేంద్రంగా ఎంపిక చేయాలి

## -ఆట - పాటతో నిరసన వ్యక్తం చేసిన బాదె నర్సయ్య

*గరిడేపల్లి,అక్టోబర్ 5 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామాన్ని నూతన మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య డిమాండ్ చేశారు. కీతవారిగూడెంను మండలం చేయాలంటు శనిఆరం కళాబృందంచే ఆట - పాట లతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కీతవారిగూడెం గ్రామాన్ని నూతన మండలం చేయటం ద్వారా 16 గ్రామపంచాయతీలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. 16గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూం ుతుం దన్నారు. ప్రభుత్వం ఇటీవల అనేక కొత్త మండలాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. దీనిలో భాగంగా కీతవారిగూడెం గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలోని పాలకులు, ప్రస్తుత పాలకులు ఎన్నికల సమయంలో కీతవారిగూడెంను మండలం చేసా ్మని హామి ఇచ్చి మరిచిపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు అవుతున్నా ఇప్పటివరకు మండలాన్ని చేయకపోవడం బాదాక రమన్నారు. మండలాన్ని ఏర్పాటు చేయకపోతే రిలే నిరహారదీక్ష చేపడు తానని తెలిపారు. మండలం ఏర్పాటు చేసేవరకు ఈప్రాంత ప్రజలు ఉద్యమం చేసేందుకు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# తమిళనాడు రాష్ట్ర తరహాలో తెలంగాణ విలేకరులకు పెన్షన్లు మంజూరు చేయాలి

## ప్రభుత్వానికి సిపిఐ నాయకుడు విజ్ఞప్తి



*పెన్‌పహాడ్,5అక్టోబర్,ప్రభాతవార్త:*

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెంగాణలో కూడా పాత్రికేయులకు నెలకు 10వేల రూపాయలు పెన్షన్ అందించాలని సిపిఐ జిల్ల కార్యవర్గ సభ్యులు , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన మండల కేంద్రంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు , ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీనుతో కలిసి మాట్లాడారు.పాత్రికేయులు ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేస్తున్నారని ,పత్రిక యాజమాన్యాలు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వకున్నా అనేక వ్యయప్రయాసలకు ఓర్చి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను అధికారులు,పాలకుల దృష్టికి తీసుకెళుతున్నారని,ఆ క్రమంలో అనేకమందికి తమ విలువైన ప్రాణాలు పోగొటు ్టకుంట ున్నారన్నారు.అలాంటి సంఘటలు అనేకం ఉన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.అనారోగ్యం ,ఆర్థిఖ సమస్యలతో అల్లాడుతున్న వారిని గుర్తించి నెలకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.అదేవిదంగా పక్కా గృహాలు ప్రభుత్వం అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విలేకరుల బాధను గమనంలో ఉంచుకొని వారి న్యాయమైన కోరికలను అర్థం చేసుకుని ఆదుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాల అభివృద్ధి





## : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 5 పభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాలు, గిరిజన తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసు కెళ్తున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ట్రైబల్ వెల్ఫేర్ నిధులు రూ.9.80 కోట్లతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లగూడెం-అనాజిపురం బిటి రోడ్డుకు నిలంబావి వద్ద రూ.2.10 కోట్లు, సూరెపల్లి-చందుగానీతండా బిటి రోడ్డుకు చందుగాని తండా వద్ద రూ.3.15 కోట్లు, ముగ్దుంపల్లి-రామునిగుండ్లతండా రోడ్డుకు రామునిగుండ్ల తండా వద్ద రూ.2.45 కోట్ల నిధులతో నిర్మాణ పనులు, చిన్నరావుపల్లి-సీనాతండా బిటి రోడ్డు కోసం సీనాతండా వద్ద రూ.2.10 కోట్ల నిధులతో నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి పింగల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం గడ్డం బాలక్రిష్ణ, దండెం ప్రభాకర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, జిట్టా అమరేందర్‌రెడ్డి, అంబటి శుభాష్‌రెడ్డి, సందిగారి బస్వయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గూడూరు నిఖిల్‌రెడ్డి, రామసాని నివాస్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, బానోతు గోపి నాయక్, రాజేందర్ నాయక్, బక్కన్న దేవదాసు, బాలరాజు, ప్రత్యేక అధికారి ఉషా, పంచాయతీ కార్యదర్శులు జకీర్, సత్తిరెడ్డి తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాదారణ ప్రసవాలను పెంచాలి

## : జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే





**బీబీనగర్, అక్టోబర్ 5 పభాతవార్త** ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాదారణ ప్రసవాలు పెరిగేలా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే సూచించారు. శనివారం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఓపి పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను, రికార్డులను పరిశీలించారు. మందుల స్టాకు తదితరాలను పరిశీలించారు. అవసరమైన చోట ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని సూచించారు. ఈ మాసంలో రపసవం అయ్యే గర్భిణీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదారణ ప్రసవం అయ్యేలా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట పిహెచ్‌సి వైద్యులు డా॥శ్రావణ్‌కుమార్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# నందగిరి బాలరాజు మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

*చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త*

చౌటుప్పల్ మండలం రెడ్డిబావికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నందగిరి బాలరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై శనివారం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో మాదగోని శేఖర్, గంగాపురం వెంటకేశం, మాజీ సర్పంచులు నందగిరి శ్యామ్, ఆవుల మల్లయ్య, వెంకటేశం, నరేష్ తదితరులున్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చండూరు,5అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరులోని డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనదని ,గొప్పదని, ప్రకృతిలోని దైవత్వాన్ని తెలుపుతుందని అన్నారు. ఈ పండుగ తెలుగు ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ పాటలతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించిన లయన్ క్లబ్ చారిటబుల్ ట్రస్టు

*నకిరేకల్ 05 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల వృద్ధాశ్రమంలో లయన్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపుకు ప్రత్యేక ఆహ్వానితులుగా నల్గొండ జడ్జి దీప్తి పాల్గొన్నారు. నాగిరెడ్డి నల్గొండ డాక్టర్స్ మరియు నకిరేకల్ డాక్టర్స్ హాజరై టెస్టులు చేసి వృద్ధులకు హెల్త్ క్యాంపు నిర్వహించి సెమినార్ నిర్వహించారు. వృద్ధులకు పండ్లను మందులను వారికి బిపి షుగర్ క్యాంపు నిర్వహించి అందరికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి దీప్తి, నాగిరెడ్డి చాటర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, చాటర్ ప్రెసిడెంట్ నవ్య, స్వప్నారెడ్డి, రమాదేవి, డాక్టర్ వీరబ్రహ్మాం, యాదగిరిరెడ్డి, సత్యనారాయణ, రమేష్, శంభు లింగారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సూర్యచంద్రరావు, ట్రస్ట్ చైర్మెన్ రామ్మోహన్ రావు, సెక్రటరీ యాదగిరిరెడ్డి, ట్రెజరర్ నారాయణరెడ్డి, ఆశా వర్కర్స్, స్టాఫ్ అందరు హాజరై వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.




# జి.వెంకటస్వామికి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా జి.వెంకటస్వామి దళిత, బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతిని పురస్కరించుకోని శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెంకటప్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆహార సంస్థలో స్వచ్ఛతకై ప్రత్యేక ప్రచార ఉద్యమం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*




ప్రభుత్వ కార్యాలయాలలో వ్యవస్థాపరంగా స్వచ్ఛతను పాటించే కార్యక్రమంతో పాటు చాలా కాలంగా పెండింగ్ పడ్డ వ్యవహారాలను కనీస స్థాయికి పరిమితం చేయడానికి భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు సంస్థ నల్గొండ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచార ఉద్యమం 4.0 ఈ నెల 31వ తేది వరకు నిర్వహించబడుతుందని సంస్థ నల్గొండ ఇన్‌చార్జి డివిజనల్ మేనేజర్ హీరా సింగ్ రావత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రచార ఉద్యమం 4.0ను రెండు దశల్లో ఆచరిస్తున్నారని మొదటి దశ సన్నాహాక దశను సెప్టెంబర్ 16 నుండి ప్రారంభించి అదే నెల 30న ముగించామని రెండో దశ అయిన అమలు దశను మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 2న ప్రారంభించి ఈ నెల 31 వరకు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. అంతేకాక ఈ కార్యక్రమంలో ముఖ్య అంశాలైన ఫైళ్ల వర్గీకరణ, ఏరివేత, చరిత్రాత్మక రికార్డుల సంరక్షణ వంటి విషయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంస్థాగత లక్ష్యాలు నిర్దేశించుకోని ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులందరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

# ఆదర్శ పాఠశాలల్లో కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్(1), అసిస్టెంట్ కుక్(2) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు లతమ అప్లికేషన్లను ఈ నెల 6 నుంచి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు చౌటుప్పల్‌లోని కెజిబివి పాఠశాలలోని ఎస్‌ఓకు దరఖాస్తులను అందజేయాలని ఎంఇఓ ఈ.గురువారావు ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్ 10వ తరగతి ఉత్తీర్ణత, అసిస్టెంట్ కుక్ 7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారై 18 ఏళ్లకు పైబడిన వారై ఉండాలని ఆయన తెలిపారు. చౌటుప్పల్ మండలం వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

# సీతారాం ఏచూరి అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 5 ప్రభాతవార*



ప్రపంచ మేధావి, మార్క్సిస్ట్ సిద్ధాంకర్త సిపిఎంజాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్‌లు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం భగ్య గోపస ముద్రంతండా రెండవశాఖ మహాసభను నిర్వహించారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి రైతాంగ వ్యతిరేక కార్యక్రమం చేస్తూ మత రాజకీయాలు చేస్తుందని అరోపించారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతూ నిత్యం దాడులను ప్రోత్సాహిస్తుందన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని, సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, భాగ్యనాయక్, హుష్యానాయక్, వినోద్‌నాయక్, కస్నానాయక్, బాబు, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం, ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, అక్టోబర్ 5 ప్రభాతవార్త*





ప్రముఖ గాందేయవాది, కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ అర్)అన్నారు. కాకా అనే పేరుతో తెలంగాణలో సుపరిచితుడైన వెంకటస్వామి 95జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని వైజంక్షన్ వద్ద అయన విగ్రహానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్రమ ంత్రిగాసే వలందించిన అయన తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేషకంగా కృషి చేశారని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన అయన నేటి యువ తకు అదర్శనీయుడన్నారు. అయన అశయ సాధనను అయన కుమారులు, మనుమలు సాధించేందుకు ఇప్పటి వరకు ప్రజాక్షేత్రంలోని ప్రజాసేవధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కోడిరెక్క శౌరి, బొప్పని నగేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కేంద్ర మంత్రి వెంకట్‌స్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో అయన చిత్రపటానికిమిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఒక్కొక్క పువ్వేసి చందమామ

## - వైద్య ఆరోగ్యసిబ్బంది ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ సాంస్కృతి సం ప్రదాయాలు ప్రతిబింబించేలా మేము సైతం సిద్ధం అంటూ నేరేడుచర్ల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బంది బత క మ్మ సంబరాలుశనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రా ధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పున్న నాగిని, హోమియో వైద్యురాలు ఆర్.శృతి, ఫార్మసిస్టులు, స్టాఫ్‌నర్సులు, పిహెచ్‌సి పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలు తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఆరోగ్యకేంద్రానికి తీసుకొచ్చి ఒకచోట చేర్చి వాటిచుట్టూ లయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు. ఈ బతుకమ్మ సంబరాలలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ధన మ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంతో పూజలందుకున్న శ్రీదుర్గాదేవి

*మేళ్లచెరువు అక్టోబర్ 5 ప్రభాతవార్త*



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కోదండ రామాలయంలో శనివారం దసరా నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంతో శ్రీదుర్గాదేవి అమ్మవారు పూజలందుకున్నారు. సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి కట్టె పొంగలి, పరమాన్నం, నైవేద్య ప్రసాదముగా ఆరగింపు చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కొంక పాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవి ష్ణువ ర్ధనశర్మ , ధనుంజయశర్మ, యాత వాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరిస ాధ ునిరంనుదర్శనంప్రసాదా చారు ్యలు, మో హన కృష్ణ మా చార్యులు, నల్లాన్ చక్ర వర్తుల వెంక టప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, జ్యోష్యుల శ్రీరామచ ంద్రమూర్తి, బొర్ర రాజగోపాలం, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నానబియ్యం బతుకమ్మ ఉత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, శ్రీనగర్ కాలనీలో, ప్రియానగర్ కాలనీలో, సువర్ణకాలనీలో, మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నానబియ్య ం బతుకమ్మ ఉత్సవ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. నానబెట్టిన బియ్య ం, పాలు బెల్లంతో చేసిన నైవేద్య ప్రసాదాలను ఆరగింపుచేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. తదుపరి స్థానిక చెరువుల్లో శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




# ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి..నీటి సరఫరా సిబ్బందికి శిక్షణ

*మిర్యాలగూడ, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల పరిధిలోని గ్రామాలలో నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి శనివారం మిర్యాలగూడ మండల పరి షత్స మావేశమందిరంలో ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ డిఈలు వెంకట్‌రెడ్డి, అన్వర్‌లు చేతిపంపులు మోటార్‌గేట్‌వాల్స్ రిపేర్ సహా పైప్ లీకేజి నివారణతో పాటు మంచి నీటి నాణ్యతపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన సిబ్బంది గ్రామాల్లో నీటిసరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, ఏఈలు ఉమామహేశ్వరి, మౌనిక, ల్యాబ్ సిబ్బంది జి. క్రాంతికుమార్, జి.మధు, పి.బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి

*త్రిపురారం,5అక్టోబర్,ప్రభాతవార్త:*



నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలక వర్గాన్ని మార్కెటింగ్ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు ఆ శాఖ కార్య దర్శి ఎం.రఘునందన్‌రావు ఉత్తరు ్వ లు వెలువరి దుగ్గేపల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వైస్ చైర్మన్‌గా, పోలగానిపరుశురా ం(కామారెడ్డి గూడెం) అనుమల మంజుల (తిపురారం),గంగుల గురు వయ్య (బాబ ుసాంయి పేట), కూరాకుపాటి సైదులు(పెద్దదేవులపల్లి)లను మార్కెట్‌కమిటి డైరరెక్టర్‌లుగా నియమించారు.స్థానిక ఫాక్స్ చైర్మన్ దానావత్ జయరాం నాయక్, ట్రేడర్స్ నుండి రేపాల మధుసూదన్‌లను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.వైస్ చైర్మన్‌గా ఎంపికైన శ్రీనివాస్‌రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ,పెద్దదేవులపల్లి ఫాక్స్ చైర్మన్‌గా పని చేయడంతోపాటు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం క్రియాశీలకంగా వివిద హోదాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం ప్రజల మధ్య ఉండి పోరాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తూ నమ్మిన సిద్ధాంతాల కొరకు రాజీలేని పోరాటంతో ఆపత్కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి ఆ ప్రాంతంలో పార్టీ పటిష్టతకు విశేషంగా కృషి చేశారు.వీరి నియామకంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్ 27 చివరి ఆయకట్టుకు నీరు అందించాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త*

ఎల్ 27 ఎత్తిపోతల పథకం పరిధిలోని నేరేడుచర్ల మండలంలోని చివరి భూములకు నీరందించాలని నేరేడుచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు శనివారం కోరారు. ఎత్తిపోతల పథకం రెండు పంపులు మాత్రమే పని చేస్తుండటంతో మేడారం, బక్కయ్యగూడెం పొలాల రైతులు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకంలో కేవలం రెండు పంపులు మాత్రమే నడపడం వలన చివరి ఆయకట్టు రైతులకునీరందక చాలా ఇబ్బంది పడుతున్నారని, కనీసం 3 పంపులు పని చేస్తేనే కానీ చివరి ఆయకట్టుకు నీరందుతుందని ఎండలు తీవ్రంగా ఉండటం వలన నీరు సరిపోవడం లేదని, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని 3 పంపులు పనిచేసే విధంగా చర్యలు తీసుకొని చివరి ఆయకట్టు పంట పొలాలను రక్షించాలని కోరారు.

# ఉత్సవ ఊరేగింపుల్లో డిజె నిషేధం

## ..ఎస్ఐ రవీందర్

పెన్‌పహాడ్,5అక్టోబర్,ప్రభాతవార్త:

మండలంలో వివిద ఉత్సవ వేడుకల్లో ఊరేగింపుల్లో డిజె నిషేధించబడిందని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూచనల మేరకు మండలంలో జరిగే ఊరేగింపుల్లో డిజె సిస్టం నిషేధిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. డిజెలోంచి ఉత్పన్నమయ్యే అధిక శబ్దాలవల్ల హృద్రోగులకు, వృద్ధులకు గుండెపోటు ఇతర హృదయ సంబందిత ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉండటంతోపాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబందిత సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయని అన్నారు. ఈ కారణంలో డిజె సౌండ్‌మిక్సర్లు, బాణా సంచా వినియోగాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే 5ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తిభావంతో జరుపుకోవాలని ,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు , గ్రామపెద్దలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.






# పోగొట్టుకున్న ఫోన్ దొరికింది

## సాంకేతిక పరిజ్ఞానంతో సాధ్యమైంది

## ఎస్ఐ నరేష్

గరిడేపల్లి,అక్టోబర్ 5 ప్రభాతవార్త



రెండు నెలల క్రితం ఒక వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ దొరికింది. మండలంలోని గడ్డిపల్లికి చెందిన బచ్చు నారాయణ అనే వ్యక్తి రెండు నెలలక్రితం పోగొట్టుకున్నారు. ఈవిషయాన్ని గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. గరిడేపల్లి ఎస్ఐ నరేష్ ఆదేశాలతో పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను కనుగొన్నారు. దొరికిన ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడు బచ్చు నారాయణకు శనివారం ఎస్ఐ నరేష్ అందచేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీసులకు పిర్యాదు చేస్తే సిఈఐఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వస్తువుల పట్ల అజాగ్రత్తగా ఉండవద్దని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పోయిన ఫోన్‌ను కనిపెట్టి అందచేసినందుకు నారాయణ ఎస్ఐ నరేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్టిసైడ్స్‌అండ్ పెస్టిలైజర్స్‌ను పరిశీలించిన ఏడిఏ

మోతె,5అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్‌వద్ద నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ షాపును కోదాడ ఏడిఏ యల్లయ్య శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాను ఎమ్మార్పి ధరలకంటే అదనంగా అమ్ముతున్నారని రైతు ఫిర్యాదు చేయడంతో షాపులో విచారణ చేయడం జరిగిందని తెలిపారు. కొంతమంది రైతులతో మాట్లాడగా ఈ షాప్‌లో యూరియా ఎమ్మార్పి ధరలకే విక్రయాలు నిర్వహిస్తున్నారని రైతుల విచారణలో తెలపడం జరిగిందని అన్నారు. ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ షాప్ నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విక్రయాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్

పెన్‌పహాడ్,5అక్టోబర్,ప్రభాతవార్త:



కల్లు గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదాలబారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవించే గీత కార్మికులను ప్రమాదబారిన పడకుండా రక్షించడంకొరకు ,గాయాలు కాకుండా నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్ ఏర్పాటు చేసిందని అంజిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మండల కేంద్రంలోని వివిద గ్రామాల గీత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ రక్షణ కిట్ గీత కార్మికులకు ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఉపయోగించుకోవడంవల్ల ప్రమాదాలు నివారించవచ్చని, ఈ రక్షణ కిట్ ఉపయోగించకుండా తాటి చెట్టు ఎక్కినప్పుడు కిందపడితే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వదని తెలిపారు. ప్రతి గీత కార్మికుడు రక్షణ కిట్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ శ్రీరాములు, సంఘం మండల అధ్యక్షుడు పొట్టిశెట్టి సైదులు, జిల్లా కమిటి సభ్యులు బోడ సైదులు, బోడ పరుశురాములు, వివిద గ్రామాలనుండి సొసైటీ అధ్యక్షులు మామిడి వెంకన్న, దొంతగాని రాంబాబు, పందిరి సైదులు, మామిడి కృష్ణయ్య, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనిల్, నర్మద, బిసివెల్ఫేర్ హాస్టల్‌వార్డెన్లు భుజంగం రాంబాబు, శిక్షకులు అబ్బగాని కాశయ్య, ఆకుల రమేష్, అనంతుల చంద్రయ్య, గీత కార్మిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడులో అన్నదానం

గరిడేపల్లి,అక్టోబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు గ్రామంలో గెల్లి లచ్చయ్య కాలనీలో శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ మాజి సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి, అందె సత్యనారాయణతో కలిసి ప్రారంభించ వారు మాట్లాడుతు 21సంవత్సరాలుగా దుర్గామాత ఉత్సవాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవ కమిటి మున్ముందు చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కటకం వేణు, మచ్చ కృష్ణయ్య, మండవ సైదులు, నక్క సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటస్వామి స్ఫూర్తితో పని చేయాలి

## ...ఎంపిడివో విజయకుమారి



త్రిపురారం,5అక్టోబర్,ప్రభాతవార్త:

తెలంగాణ ఉధ్యమకారుడు , ఉత్తమ పార్లమెంటేరియన్ ,కేంద్రమాజి వ జి.వెంకటస్వామి స్ఫూర్తితో నేటి యువత పని చేయాలని ఎంపిడివో విజయకుమారి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెంకటస్వామి 95వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నారాబత్తోజు సుధీర్‌కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు అలుగుబెల్లి దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శి అద్దంకి పరంధాములు, కార్యాలయ ,ఉపాధిహామీ సిబ్బంది మహేష్, కలకొండ శివ, అశోక్, మచ్చ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి జెడ్పీటిసి దంపతులు


పెన్‌పహాడ్,5అక్టోబర్,ప్రభాతవార్త:



మండలంలో దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకలను భక్తులు శనివారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో కనకదుర్గమ్మ దేవాలయంలో మాజి జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు రమణ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. భక్తులు నవరాత్రి ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, దొంగరి సోమేశ్వర్‌రావు, బొలిశెట్టి సైదులు, గోపగాని శ్రీనివాస్, పిన్నని సందీప్‌వర్మ, ఆర్తి సూర్యనారాయణ, ముదిగొండ వెంకటయ్య, పత్తిపాక నాగమణి, బొలిశెట్టి సత్యవతి, పబ్బతి శంకరమ్మ, కీత సరోజినమ్మ ,చెరుకుపల్లి లక్ష్మి, మాలధారణ స్వాములు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎస్సై తక్యుద్దీన్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏరాటు చేసిన దుర్గామాత అమ్మవారి ఎస్సై తక్యుద్దీన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

పెన్‌పహాడ్,5అక్టోబర్,ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కనకదుర్గమ్మ గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని వివిద గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు .మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ దేవాలయంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు ఇటువంటి సత్యనారాయణ శర్మ చేతులమీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అమ్మవారి ఆశిస్సులను పొందాలని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు మాలధారణ స్వాములు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదర్శన



## -భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు పూర్ణ గిరి స్వామి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వయంభు సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామివారు కోరుకున్న భక్తులకు కొంగు బంగారంలా ఫలాలు కోరికలు తీర్చే ఇలవేల్పు పూర్ణగిరి స్వామి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమాస దానయ్య గౌడ్, భూష బోయిన శ్రీశైలం యాదవ్, నల్లమస ఉపేందర్ గౌడ్, గడసందుల రమేష్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, ఏనుగు ఇంద్రారెడ్డి, నల్లమాస శంకర్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, జంగారెడ్డి, శేఖర్, సబర్ కార్ వెంకటేష్, నల్లమాస కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ప్రజల దాహార్తిని తీర్చిన నాయకులు

ఆలేరు ప్రభాతవార్త:



తాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి సొంత నిధులు వేచించి ప్రస్తుత నీటిని దాహార్తిని తీర్చిన ఘనత ఆలేరు మండల కేంద్రం టంగుటూరు గ్రామంలో శనివారం జరిగింది. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధి జూకంటి అనురాధ అనిల్ గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడటంతో ఈ విషయాన్ని గమనించి ఆయన ఓవైపు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టక పోవడంతో దీనితో ప్రజలు తాగు నీటి కోసం అల్లాడుతున్న ప్రజలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ క్రమంలో తాను ఉన్నానంటూ రూ.50వేలతో వాటర్ ప్లాంట్‌ను రిపేర్ చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోగు ఎలేందర్, రామ బుషి, విటల్, రోశయ్య, రమేష్, సామ్యూల్, యాదగిరి, సిద్దులు, సోమిరెడ్డి, వీరమల్లు, నర్సింలు, రాములు, కేశవులు, యేసు రుషి కిషన్, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ తరాలకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం

## -ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగపూడి అనిత
## -ద్వితీయ స్థానం పొంది పథకాన్ని అందుకుంటున్న భువనగిరి టీం కెప్టెన్ సుష్మా స్వరాజ్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):




విద్యార్థులకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం అని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వలగపూడి అనిత అన్నారు. శనివారం సిబిఎస్ఈ క్లస్టర్ 7 రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో భువనగిరి పట్టణానికి సంబంధించిన న్యూడైమెన్షన్ పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూని(పాయకరావుపేట) శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల అండర్ - 14 విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. టీం కెప్టెన్ జనగాం సుష్మా స్వరాజ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వలుగపూడి అనిత చేతుల మీదుగా కప్, పథకాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ ద్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థులను సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## హమాలీ కార్మికులు మిఠాయి పంపిణీ

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరిగాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ అన్నారు. స్థానిక పట్టణ కేంద్రంలో సివిల్ సప్లయి గోడౌన్ వద్ద శనివారం హమాలీలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు కూలి రట్లు పెంచాలని, అనేక సార్లు ధర్నాలు చేసి ప్రభుత్వం దృష్టికి వెళ్లిన సందర్భంగా సివిల్ సప్లయిలో స్వీట్లు పంపిణీ చేసిన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, కోరుటూరి శ్రీనివాస్, బర్మా ఉప్పాలయ్య, గజరాజు సంపత్, బంధ్రు సంపత్, ఎగ్గిడి శ్రీనివాస్, పల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా శనివారం పట్టణంలోని బాలుర, బాలికల కళాశాలలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ.. అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ విద్యారంగం పటిష్టతపై రాజీ లేని పోరాటం చేసే అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ సభ్యులు గుజ్జ బాలయ్య, డి.కుమారస్వామి, కె.వెంకన్న, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



స్థానిక భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎవేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ రామానుజుల రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం కీలకపాత్ర వహించారని, అంతే కాకుండా ఇండ్లు లేని నిరుపేదల పక్షాన పోరాడి వారందరికీ ప్రభుత్వం నుండి ఇండ్లు కట్టించి ఇచ్చారని, వారి సొంత ఇల్లును సైతం పార్టీ ఆఫీసుకు ఇచ్చిన యోధుడని, వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా ఆయనను ఆదర్శంగా తీసుకొని మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ సేవలు అభినందనీయం: చిమ్ముల

ప్రభాతవార్త బొమ్మలరామారం:




ఉస్మానియా కాలేజ్ మెడికల్ సేవలు అభినందనీయమని మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ప్యారారం గ్రామాన్ని ఉస్మానియా మెడికల్ కాలేజీ విద్యార్థులు దత్తత తీసుకున్నారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు 84 మందితో పాటు ఉస్మానియా హాస్పిటల్ డాక్టర్ వచ్చి, ప్రతి మూడిళ్లకు ఒకరు చొప్పున మొత్తం గ్రామంలో ఇంటింటి సర్వే చేసి ఓపీ సేవలో అందరినీ పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. ఈ విధంగా ప్రతీ నెలలో రెండవ శనివారం, నాలుగవ శనివారం ఇలా మూడు సంవత్సరాలు పాటు దత్తత తీసుకొని పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్యారారం గ్రామాన్ని ఉస్మానియా మెడికల్ స్టూడెంట్స్ వారు దత్తత తీసుకున్నందుకు మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా హాస్పిటల్ ప్రొఫెసర్, హోదా నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు పావని, మనీజా, రితిక, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండిఓ కార్యాలయంలో వెంకటస్వామి జయంతి ఉత్సవాలు

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి.వెంకటస్వామి జన్మదిన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ డి.మల్లయ్య, దేవేందర్, చేనేత సహకార సంఘం చైర్మన్ దుడక ఉప్పలయ్య, గంగాపురం మాజీ సర్పంచ్ దార సైదులు, పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, విజయ, నూరుద్దీన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:



మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకట స్వామి 95వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జైపాల్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ శ్యామ్ సుందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ ఏఓ జగన్ మోహన్ ప్రసాద్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దొంకెన రాజు గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారి నరసింహులు అనారోగ్యంతో మరణించడంతో మండల కేంద్రానికి చెందిన దొంకెన రాజు గౌడ్ శనివారం 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మడిగె వెంకటస్వామి, భాను, శేఖర్, సతీష్, కార్తీక్, వేణు వంశీ, దుర్గా, బషీర్, రాజు, కృష్ణ, బాలరాజు, నితీష్, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అశ్వద్ధ నారాయణస్వామి శాంతి కళ్యాణం

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారు అలంకరణ

నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా స్థానిక విజయదుర్గ ఆలయంలో మూడవరోజు శనివారం శ్రీఅశ్వద్ధ నారాయణ, శ్రీనింభ మహలక్ష్మిల (యాపచెట్టు, రావిచెట్టుకు) శాంతి కళ్యాణం వేడుకలను అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాలనడుమ జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు మొలుగు శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా శాస్రోక్తంగా భక్తి శ్రద్దలతో వేపచెట్టుకి రావిచెట్టుకి కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చునగా కళా ్యణ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. విజయదుర్గ ఆలయంలో



మూలవిరాట్ అమ్మవారి విగ్రహంతో పాటు ఉత్స వ విగ్రహానికి సకల జీవరాశికి ఆహార ం ప్రసాదించే అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. పరిసర ప్రాంతాల్లో ఎక్కడ నిర్వహించని విధంగా అమ్మవారి నవరా త్రి ఉత్స వాలను ప్రతినిత్యం ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిస్తుండటంతో అత్యధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిపోతుంది. స్థానిక శివాలయంలో ఆల యప్రధాన పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ అమ్మవారిని అన్న పూర్ణా దేవిగా అలంకరించారు. ఒక చేతిలో అక్షయ పాత్ర, మరో చేతిలో గరిట పట్టు కొని ప్రజల ఆకలిదప్పులను తీర్చే తల్లిగా అన్నపూర్ణదేవి రూపం భక్తు లను విశేష రీతిలో ఆకట్టుకొనగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆయా ఆలయ కమిటిలు పర్యవేక్షిస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందిసు ్తన్న ఆశ కార్యకర్తల అన్ని సమస ్యల పరిష్కారానికి మంత్రి ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తానని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. హైద్రాబాద్‌లోని ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ సంస్థ విశిష్ట డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా ఆశవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తల సేవలను ఉపయోగించుకొని ఎలాంటి అభివృద్ధి పథకాలు అందించలేదన్నారు. ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం, ప్రమాద బీమా, హెల్త్‌కార్డులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. హుజూర్‌నగర్‌లో విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం రూ.14కోట్లు కేటాయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఐఎన్‌టియుసి



కార్మిక సంఘాల పక్షాన కృతజ ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆశ సంఘం నాయకులు జానకి, నిర్మల, సబిత, సంధ్య, ఐఎన్‌టియుసి నాయకులు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, పాశం రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి పూజలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గమ ్మ దేవి అమ్మవారి దేవాలయంలో శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణతో భక్తులకు . ఉదయం నుంచి దేవాలయంలో విశేష పూజలు, పారాయణములు నిర్వహించారు. ప్రధాన అర ్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు అమ్మవారి స్వరూపం గురించి భక్తులకు తెలియజేస్తూ అన్ని దానముల కన్నా ఉన్నతమైన దానం అన్నదానం అని, లోకంలో ఉన్న ప్రజలందరి ఆకలి తీర్చే అమ ్మవారి మాతృ స్వరూపమే అన్నపూర్ణదేవి అవతారమని తెలియజేశారు. అవ ్మవారు తమ వామహస్తంలో రన పాత్ర ధరించి ఆదిభిక్షువుగా యాచించ వచ్చిన లయకారుడైన విశ్వేశ్వరునికి భోజనం అందించినట్లుతెలిపారు. ఈ రూపంలో ఉన్న దుర్గాదేవిని దర్శించుకుంటే కాశీకి వెళ్లిన పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా అన్నమయ ్య భజన మండలి, భక్తి గీతాలు, గుడిసేవ, తీర్థ ప్రసాద వినియోగాలు, కనకదుర్గ సేవా సమాజం సభ్యులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అర్చకులు కల్వకొలను పురుషోత్తంశర్మ, ఫణికుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత గడ్డం వెంకటస్వామి జయంతి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి దివంగత దళిత జాతీయ నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన కార ్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్‌కె.యాకూబ్‌పాషాలు మాట్లాడుతూ రాష్ట్ర, దేశ రాజకీయాల్లో దివంగతవెంకటస్వామి చురుకైన నాయకుడిగా కార్మికుల దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆదర్శనాయకుడని తెలిపారు. ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గుర్తించి అధికారికంగా జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టి అధికారులు రాజశేఖర్, మస్తాన్, సైదా, రషీద్, మెప్మాసిబ్బంది, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ అందజేసిన మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి

**- రూ.50 వేల ఛార్జింగ్ ట్రై సైకిల్ వికలాంగుడికి అందజేత**

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలో 1వ వార్డుకు చెందిన చింతమల్ల నగేష్ గత కొద్దికాలంగా పక్షవాతంతో బాధపడుతూ నడవడానికి ఇబ్బందిపడుతున్నాడు. నగేష్ విషయం తెలుసుకున్న వేపల సింగారం గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి శనివారం విద్యుత్ ఛార్జింగ్ ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని సదుద్దేశ్యంతో ట్రై సైకిల్‌ను అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో ఆర్థికంగా ఇబ ్బంది పడుతున్న పలువురికి కూడా సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, కామళ్ల క్రాంతి, జంగం రోశయ ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా వెంకటస్వామి జయంతి

నేరేడుచర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త



దివంగత కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిలు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటాలు

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు**

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 5 ప్రభాతవార్త



ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస ్యలను పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రేపాకుల మురళి, సిద్దాల వెంకటయ ్య, చీకూరి తిరపయ్య, చందాల భిక్షం , మాధవరావు, వీరమల్లు, వెంకటేశ్వర్లు, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**- వార్డు ప్రజలకు, భక్తులకు అన్నదానం**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 13వ వార్డులో దేవీ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారికి అన్నపూర్ణదేవిగా అలంకరించి ప్రత్యేక ఎ నిర్వహించడంతోపాటు వార్డు ప్రజలకు, భక్తులకు కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్ ఆధ్వర ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా మునిసిపల్ వైస్ చైర్మన్ కోతి సంప్‌త్‌రెడ్డి తోపాటు 11, 12, 16 వార్డుల కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్‌కుమార్, వెలిదండ సరిత వీరారెడ్డి, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తేజావత్ రవినాయక్, సైదులునాయక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బుద్ధవనంను సందర్శించిన అశోక, అంబేద్కర్ దమ్మయాత్ర బృందం సభ్యులు

*నాగార్జునసాగర్ 05 ప్రభాతవార్త*

అశోక, అంబేద్కర్ దమ్మయాత్ర బృందం సభ్యులు ప్రపంచ శాంతి, బందుత్వాన్ని కోరుతూ శనివారం నాడు బృందం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం చేరుకుంది. ఈ బృందానికి తెలంగాణ రాష్ట్రం తరఫున పూజ్య బిక్కు సద్దా రక్కిత సాదర స్వాగతం పలికి బౌద్ధం పరుడ విల్లిన, విజయపురి నేటి నాగార్జునసాగర్ బుద్ధవనానికి ఆహ్వానించారు. ఈ బృందం సభ్యులు ముందుగా బుద్ధ భగవానుని పాద పద్మాల వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిపారు. అనంతరం బుద్ధ వనంలోని మహా స్థూపంలో అత్యంత పవిత్రంగా భావించబడుతున్న బుద్ధ భగవానుని బండాగారాన్ని సందర్శించి అక్కడ ధ్యానం చేశారు. అనంతరం బుద్ధ వనంలోని శ్రీలంక దేశం భిక్షువులు ఏర్పాటు చేసిన ఆచార్య అవకాన బుద్ధుని నిలువెత్తు విగ్రహాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా నేషనల్ బుద్దిస్ట్ పేటర్నాటి సొసైటీ కౌన్సిల్ పూజ్య మౌర్య బౌద్ధ బిక్కు భారతీయ ప్రభు మాట్లాడుతూ ఈ



యాత్ర కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నుండి బయలుదేరి దీక్ష భూమి నాగపూర్ చేరుకుంటుందని అక్కడ అశోక విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ బృందంలో దమ్మ కమిటీ సభ్యులు దమ్మా ధర్మేంద్రన్, ఉపాసకులు రాజేంద్రన్, కేరళ రాజగోపాలన్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా కేంద్రాలు నిర్వహించండి

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*

వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు చేసే సెర్ఫ్ ఇకెపి సెంటర్ నిర్వాహకులు రైతులకు ఇబ్బంది కలగకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తహసీల్దార్ హరిప్రసాద్ చెప్పారు. శనివారం మండల సమైక్య కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సభ్యులు ఇన్‌చార్జిలతో సవ ావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానకాలం సీజన్‌లో దొడ్డు రకం, సన్న రకం కొనుగోలు చేసే కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులకు గ్రామాలలో వివరించి తెలపాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా సెంటర్ నిర్వాహకులు ఎవరు చేసిన వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా సన్న ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించే నిర్వాహకులు తేమ 14 శాతం ఉండాలని తాలు లేకుండా రైతులను తమ పొలాల వద్దనే ధాన్యాన్ని



తూర్పాల పట్టుకోని శుభ్రం చేసుకోని నాణ్యతతో తీసుకరావాలని రైతులను చైతన్యపరచాలని సూచించారు. ఎందుకంటే సన్న ధాన్యానికి ప్రభుత్వం బోనస్ రూ.500 చెల్లిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో ఏపిఎం సైదయ్య, ఏవో నాగేశ్వరరావు, ఏఈఓ వెంకటరెడ్డి, వివిధ గ్రామాల కేంద్రాల నిర్వహకులు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగనని, ప్రపంచానికి తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండబుగ బతుకమ్మనని కొనియాడారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గామాత దర్శనం

*తుంగతుర్తి 05 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ఆవాసం రామన్నగూడెం గ్రామంలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గామాత భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ మేరకు అర్చకులు మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు గాజుల శ్రీహరి జెట్టి ప్రకాష్, గాజుల యాకన్న, గాజుల ఉమేష్, ఉపేందర్‌నాయుడు, కళ్యాణ్‌జెట్టి ధరణి, రఘువీర్, దుర్గామాత మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ఫలితాలలో సత్తా చాటిన నీరజ

### పేదింటికి దక్కిన ప్రభుత్వ కొలువు

### అభినందించిన మిత్రులు, గ్రామస్తులు

*నకిరేకల్ 05 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ 2024 ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన నీరజ సత్తా చాటారు. పేదరికం ఆత్మ విశ్వాసం ముందు నిలువదని నిరూపించింది. పట్టణ కేంద్రానికి చెందిన కడవేరు వెంకటేశ్వర్లు పద్మ దంపతుల కుమార్తె నీరజ డిఎస్సీ ఫలితాలలో 13వ ర్యాంకుతో ఎస్జిటిగా ఉద్యోగం సాధించారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నకిరేకల్ ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ విద్యను కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యను పూర్తి చేసి డిఎస్సీ పరీక్షకు ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా ఇంటి వద్ద ఉంటూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పరీక్షకు సిద్ధమై డిఎస్సీ ఫలితాల్లో ఎస్జిటి టీచర్‌గా ఉద్యోగం సాధించింది. తన విజయం వెనక తల్లిదండ్రుల ప్రోత్సాహం మిత్రుల సహకారాన్ని మరువలేనని నీరజ పేర్కొన్నారు. పేదరికంలో పుట్టినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని మిత్రులు, గ్రామస్తులు నీరజను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామపంచాయతీ వర్కర్ అంజయ్య మృతి

*నాగారం 05 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్ భూతం అంజయ్య(51) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిడిఓ ధారా శ్రీనివాస్ మృతుడి కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దహన సంస్కార కార్యక్రమం కోసం గ్రామపంచాయతీ నిధుల నుండి 10 వేల రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# తుంగతుర్తి వార్త

## రేవూరు వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్‌గా రాజశేఖర్‌రెడ్డి

*మేళ్లచెరువు అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరులో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం జరిగిన నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌గా గాయం రాజశేఖర్‌రెడ్డి, ధర్మకర్తలుగా జంగాల ఉషయ్య, పోతు లక్ష్మీనర్సయ్య, నార్ల హనుమంతరావు, ధారావత్ కోటేశ్వరి, వేదాంతం వరప్రసా దాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ అధికారులు లక్ష్మణ్‌రావు, గుజ్జుల కొండారెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, ముడియాల కృష్ణారెడ్డి, సాదం గంగయ్య, శెట్టి రామచంద్రరావు, తొడేటి వీరయ్య, బొమ్మకంటి కొండలు, జువ్వెనబోయిన గురవయ్య, కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పాత గ్రామంలో మరియు తెలంగాణ చౌరస్తాలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం నాడు భక్తులకు మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నపూర్ణ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండలంలో డి.రేపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కాముల నర్సయ్య భార్య సోమేశ్వరి అనారోగ్యంతో చనిపోయారు. ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం మృతురాలి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు లింగయ్య యాదవ్, లింగాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 14వ విడత సామాజిక తనిఖీ

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 14వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డిఓ గుర్రం సురేష్ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం 1-4-2023 నుండి 31-3-2024 వరకు చేసిన పనులకు గాను సామాజిక తనిఖీ బృందం వారు ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో 31 గ్రాముల గాను 26-9-2024 నుండి 4-10-2024 వరకు సామాజిక తనిఖీ చేసి గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందం వారిచే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 14వ విడత సామాజిక తనిఖీ



నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, అంబుడ్స్ పర్సన్ వీరమల్లు, ఎంపీడీవో యూస్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ లింగంపల్లి నరసయ్య, ఈసీ యశోధ, ఎస్ఆర్పీలు రవి, స్వామి, టీఏలు జ్యోతి, చంద్రశేఖర్, భాస్కర్ నాయక్, శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న గుర్రాల ప్రశాంత్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామ పరిధిలోని భీమరిగూడెం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఇంద్రనగరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల ప్రశాంత్ తెలిపారు. శనివారం బతుకమ్మ పండుగ సందర్భంగా భీమరి గూడెంలో తన సొంత నిధులతో గ్రామమంతా వీధులను శుభ్రపరిచారు. అనంతరం బతుకమ్మ ఆడే స్థలాన్ని దోజర్ ట్రాక్టర్ సహాయంతో మైదానాన్ని శుభ్రపరిచారు. ఆయన చేస్తున్న పనులకు గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ దాకు నాగేష్, నాయకులు మోర ఇస్తారి, రమణమైన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదగిరిగుట్ట పట్టణ పేయింటర్స్ యూనియన్ సమావేశం శనివారం కోట స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సీసా శ్రీనివాస్ హాజరై, మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నో త్యాగాలతో తెచ్చుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికుల నడ్డి విరుస్తుంది అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులు కోట్లాది మంది ఉపాధి లేక కుటుంబాలను పోషించలేక పోతున్నారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా మరణించిన కార్మికులకు రూ.10లక్షలు, అంగవైకల్యం కలిగిన కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్‌లు, ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల



స్థలాలు, సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట యాదగిరి, యాకోబ్, ఇంద్రయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో వెంకటస్వామి జయంతి కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల వద్ద మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. తహసిల్దార్ దామోదర్, ఆర్ఐ రమేష్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజలు పాల్గొన్నారు.

## అధిక మోతాదులో మద్యం పట్టివేత

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
అధిక మొత్తాదులో మద్యం పట్టుబడిన సంఘటన శనివారం యాదగిరిగుట్టలో చోటుచేసుకుంది. యాదగిరిగుట్ట సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట ప్రాంతంలో కిరాణం షాప్‌లో మద్యం అమ్ముతున్నారని సమాచారం మేరకు శనివారం సాయంత్రం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట చౌరస్తాలో ఉన్న చిందం వరప్రసాద్‌కి చెందిన రాంచరణ్ కూల్ డ్రింక్ షాప్‌లో తనిఖీ చేయగా ఎక్కువ మొత్తంలో మద్యం లభించిందని, వెంటనే చిందం వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని ఇట్టి మద్యంను చూడగా 13.485 లిటర్స్ కలదన్నారు. అలాగే పాతగుట్టలో బైరగాని పాండుకి చెందిన రాజేశ్ కిరాణం షాప్‌లో తనిఖీ చేయగా ఎక్కువ మొత్తంలో మద్యం లభించిందని, వెంటనే బైరగాని పాండును అదుపులోకి తీసుకొని ఇట్టి మద్యంను చూడగా 5.6 లీటర్స్ కలదని, అనంతరం ఇట్టి మద్యంను, వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. కావున యాదగిరిగుట్ట పరిధిలో అక్రమంగా మద్యం అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గ అమ్మవారు

రాజాపేట ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజాపేట మండలంలోని మహాత్మా గాంధీ కూడలి వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. అన్నపూర్ణాదేవి అలంకార విశిష్టతను పూజారి తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## 99 గంటల నిరంతర భజనలో పాల్గొన్న నమిల రాజాపేట బృందం

### -అభినందించి సత్కరించిన నిర్వాహకులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిల శ్రీ సత్యసాయి సేవాసమితి, రాజాపేట శ్రీ శివరామకృష్ణ భజన మండలి భక్త బృందం శుక్రవారం సాయంత్రం 99 గంటల నిరంతర భజన కార్యక్రమంలో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. శ్రీ సత్యసాయి సేవ సమితి సంస్థలు మేడిపల్లి సమితి మేడ్చల్-మల్కాజిగిరి వారు శ్రీ సత్యసాయి 99వ జన్మదిన సందర్భంగా సంయుక్తంగా నిర్వహిస్తున్న 99 అఖండ నామ భజన కార్యక్రమంలో పాల్గొని సుమారు 50 పాటలు పాడారు. పుసునాల రామచందర్, సాయి తనరెడి కొడుకులు ఇతర నమిల భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొనగా రాజాపేటకు చెందిన బెజుగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, బెజుగం శ్రీనివాసులు, సోమసాని చంద్రం, ఉప్పల రమేష్ తదితరులు ఈ పూజా భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు గంటల పాటు నిరాటంకంగా సత్య సాయి కీర్తనలు పాడుతూ చేసిన భజనల పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం వేదిక పైన శ్రీ సత్యసాయి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ స్వామివారి జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని నమిల, రాజాపేట గ్రామస్తులు తెలిపారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

చింతపల్లి,5అక్టోబర్,ప్రభాతవార్త:
చింతపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన రైతులు కొడారి వెంకటయ్య, కేతావత్ సోమ్లా నాయక్ వరి పంటపొలాలనువ్యవసాయ శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు. నాటిన 45 రోజులకే పొట్టకొచ్చిన వరి పంట చేను అని వార్తపత్రికల్లో వచ్చిన శీర్షికతో కెవికె కంపసాగర్ శాస్త్రవేత్తలు డా.కె.చంద్రశేఖర్,డా.జి.శివప్రసాద్‌లు ఆ రైతుల వ్యవసాయ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పరిశోధన నివేదికను జిల్లా వ్యవసాయ అధికారికి అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎ.నర్సింహా, ఎస్.మధు,ఎం.మౌనిక, కార్తీక్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణం చేయండి

### -ట్రాఫిక్ సీఐ కృష్ణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
దసరా పండుగకి సొంత ఊర్లకు వెళ్లే ప్రజలకు క్షేమంగా వెళ్లి, లాభంగా తిరిగి రావాలని రాచకొండ ట్రాఫిక్ సీఐ కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కొన్ని సూచనలు చేశారు. వాహనదారులు మీ బండి కండిషన్ బయలుదేరేముందు చెక్ చేసుకోగలరని, టూ వీలర్స్ పై ఇద్దరు కట్టే ఎక్కువ వెళ్లవద్దని, టూ వీలర్స్ పై లగేజ్ బ్యాగులను సైట్స్ కట్టకుండా చూసుకోండని, మీ చిట్టి పిల్లలను తీసుకు వెళ్ళేటప్పుడు కింద పడకుండా జాగ్రత్తగా చూసుకోండని, స్త్రీల చీరలు కొంగులు, పైటలు ద్విచక్ర వాహనాల చక్రాలలో పడకుండా జాగ్రత్త వహించాలని, హెల్మెట్ ధరిస్తే మీ కుటుబానికి శ్రీ రామరక్ష అని, రాత్రిపూట టూ వీలర్స్‌పైన లాంగ్ జర్నీ చేయకపోవడం ఉత్తమని, 80 కంటే ఎక్కువ స్పీడ్‌తో నడిపినట్లయితే ట్రాఫిక్ స్పీడ్ గన్స్‌తో రూ.1000 ఫైన్ వేయబడుతుందని తెలిపారు. ఎల్లవేళలా మీ క్షేమం కోరుతామన్నారు.

## అక్రమ ఇసుక వేలం పాట రూ.27,500

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో కనుగొన్న 31 ట్రిప్పుల ఇసుకను శనివారం తహసిల్దార్ దామోదర్ సమక్షంలో వేలంపాట జరిగింది. ఆర్ఐ నర్సింలు వేలంపాట నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఐదుగురు రూ.5వేలు చొప్పున డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు. నంద కృష్ణ అనే వ్యక్తి రూ.27,500లకు రెండు ఇసుక డంపులను వేలంపాటలు స్వాధీనం చేసుకున్నారు. పూర్తి డబ్బులు చెల్లించిన తర్వాత ప్రత్యేక ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు తహసిల్దార్ చెప్పారు. కుర్రారం గ్రామ ట్రాక్టర్లను ఇసుక రవాణా అనుమతి ఇవ్వద్దని గ్రామస్తులు తహసిల్దార్‌ను కోరగా ఆయన అందకు అంగీకరించారు.

# గోవులకు దాణ పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:
సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుషపాక శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన పాండవుల భరత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గోశాలలో గోమాతలకు, దానా, కూరగాయలు, ఆకు కూరలు, గోమాతకు ఆహారంగా అందజేశారు. భరత్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గోమాతల దీవెనలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. గోమాతల దీవెనలతో అందరు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుషపాక శివకుమార్, సభ్యులు నవీన్, పవన్, భరత్ మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణగిరిలో ఘనంగా నిత్య కళ్యాణ ఉత్సవ వేడుకలు

**-అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఓం నమో వెంకటేశాయ కలియుగ బ్రహ్మాండనాయకుడు, చతుర్దశ భువనాధీశుడు అయినటువంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేకు జామున సుప్రభాత సేవ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా ప్రారంభించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పది మూడు కోట్ల దేవతలు, గోపృష్ణ దర్శనానంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన పురస్కరించుకొని వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపు బావి నుండి తీసుకువచ్చి అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన రంగురంగుల పుష్పమాలలతో మాల సేవను ఘనంగా నిర్వహిస్తూ స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన చేశారు. అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారిని ఆలయంలోని లక్ష్మి మంటపంలో కొలువుదీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వ హిస్తూ, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసుడికి వసంతోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో భక్తులకు కనివిందు చేయగా, ఉత్సవాలలో మూడవరోజైన నేడు అమ్మవారిని వీరలక్ష్మి స్వరూపంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలుగచేశారు. తదుపరి మహాలక్ష్మి హవనం



నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యాన మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి మంత్రముగ్ధులైయ్యారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా శనివారం సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు సమాచారం.

# స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరీషునికి ప్రత్యేక పూజలు

**-గిరిప్రదక్షణలో పాల్గొన్న అనేకమంది భక్తులు**

**-ప్రత్యేక సౌకర్యాలు కల్పించిన దేవస్థాన అధికారులు**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారి గిరి ప్రదక్షినలో భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు. స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా రాష్ట్ర నలుమాలల నుంచి భక్తులు తరలివచ్చి గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. మొదటగా వైకుంఠ ద్వారం(మెట్లదారి) వద్ద పూజలు నిర్వహించిన, ఆలయ అర్చకులు, స్థానికులు వందలాది మంది భక్తులతో కొండ చుట్టూ నారసింహుని నామస్మరణతో, బైనరసింహ లక్ష్మీ నారసింహ అంటూ, భక్తులు, స్థానికులు సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. విశేషముగా స్వాతి నక్షత్రమున గిరిప్రదక్షిణ చేయుట వలన దుష్ట గ్రహ, వ్యాధి గ్రహ ప్రయోగ బాధ నివారణ, గ్రహ దోష నివారణ, సంతానార్ధులకి



సంతానము, వివాహము కాని వారికి వివాహము ఏ ఏ కోరికలతో భక్తులు ఇబ్బంది పడుతున్నారో వారు ఓం శ్రీ లక్ష్మీనారసింహాయ నమ: అను నామ స్మరణలతో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణ చేస్తారో వారికి స్వామివారి అనుగ్రహముతో సమస్త కోరికలు నెరవేరి గిరి ప్రదక్షిణ ఫలము మొంది గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహుని కృపకు పాత్రులు అవుతారని వేదపండితులు భక్తులకు వివరించారు. స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కవచమూర్తుల అష్టోత్తర శతకటాభిషేకం పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో 108 కళాశాలకు పూజలు జరిపించారు. పంచసూక్తపటనంతో హోమం నిర్వహించి ఉత్సవ మూర్తులను ప్రతిష్ట అలంకారమూర్తులను అభిషేకించారు. తులసీదళాలతో సహస్రనామార్చన జరిపారు.

# యాదాద్రి దేవస్థానంలో వింత ఘటన

**-బోర్డులు చూస్తే త్రాగునీరు-తాగి చూస్తే ఫిల్టర్ కాని వాటర్-అడిగితో బోర్డులు మారుస్తామన్న ఆలయ అధికారులు-అక్కడక్కడ ఫిల్టర్ నీళ్లు ఉన్నప్పటికీ పారిశుద్ధ్య లోపంతో తాగడానికి భక్తుల ఇబ్బందులు**



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం పునర్నిర్మాణం తర్వాత భక్తుల తాకిడి పెరగడంతో కొండపైన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలయ ఈవో భాస్కరరావు చొరవతో ఇప్పటివరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తునప్పటికీ కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొండపైన ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసినటువంటి తాగునీటి వసతి కోసం నల్లాలు, వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన నీరు పూర్తిగా ఫిల్టర్ చేయాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని ఆలయ ఈవో ఎన్నోసార్లు చెప్పినప్పటికీ వాటర్ ఫిల్టర్స్ వద్ద పారిశుధ్య లోపం అపరిశుభ్రత నీళ్లు ఫిల్టర్ కాకపోవడం డైరెక్టుగా బైపాస్ కలెక్షన్‌తో రావడంతో నీళ్లు తాగడానికి భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ఫిల్టర్స్‌లో పీహెచ్చీ లెవెల్ 77 అండగా మరికొన్ని నల్లాలోంచి నేరుగా మిషన్ భగీరథ వాటర్‌ను ఎలాంటి ఫిల్టర్ లేకుండా వదిలేశారు. ఆ నీటిని పరిశీలించగా పీహెచ్చీ లెవెల్ 113 ఉంది. తాగునీరు అని బోర్డు ఉండడంతో భక్తులు ఆ నీటిని తాగుతూ ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకొని ఆలయ అధికారులు వివరణ కోరగా ఫిల్టర్ నీరు కావు కేవలం మిషన్ భగీరథ నీరు అని తెలిపారు. వెంటనే బోర్డులు మారుస్తామని తెలిపారు. ఇలాంటి సమస్యలు మరో సారీ పునరావృతం కాకుండా కిందిస్థాయి అధికారులు తమ విధులను బాధ్యతగా చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.




# పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకోం

**-కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన రైస్ మిల్లర్ల అసోసియేషన్**

*భువనగిరి ప్రభాతవార్త:*



ఏళ్ల తరబడి నుండి పేరుకుపోయిన బకాయి బిల్లులను చెల్లించే వరకు వానకాలం పంట ధాన్యాన్ని దిగుమతి చేసుకోమని జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సీఎంఆర్ చార్జీలు, ట్రాన్స్ పోర్టు బిల్లులు చెల్లించడంతోపాటు మార్కెట్‌లో పెరిగిన రేట్లకు అనుగుణంగా కింటాలు ధాన్యాన్ని సీఎంఆర్ రూపకంగా బియ్యంగా మార్చినందుకు ప్రభుత్వం క్వింటాలుకు చెల్లించే రూ.10 కమిషన్‌ను 150కి పెంచాలని, ప్రస్తుతం రైతులు పండించే హైబ్రిడ్ ధాన్యం మూలంగా గత 25 ఏళ్ల క్రితం నిర్దేశించిన ఔట్లెట్ ప్రస్తుతం రాలేకపోతుందని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులను, హమాలీ చార్జీలను బిల్లుల నిర్వహణ అదనపు వారం చార్జీలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం సమక్షంలో 100 క్వింటాల ధాన్యాన్ని టెస్టు మిల్లింగ్ చేసిన తర్వాత వచ్చిన బియ్యాన్ని ప్రమాణికంగా తీసుకొని అవుట్ లెట్‌ను నిర్ణయించాలని వారు కోరారు. 2019-20 సంవత్సరం నుంచి 2023-24 మధ్యకాలం మిల్లులకు చెల్లించాల్సిన మిల్లింగ్, డ్రైయింగ్, సీఎంసీ చార్జీలతోపాటు సివిల్ సప్లై ట్రాన్స్ పోర్టు బకాయి చార్జీలు, ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన ట్రాన్స్ ఫోర్టు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి తమను ఆదుకోవాలని, కెపాసిటీ లేని మిల్లులకు పరిమితికి మించి ధాన్యాన్ని ఎక్కువ దిగుమతి చేస్తే డి పాల్టర్ అయ్యే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ ఇచ్చిన వినతిపత్రంలో తమ ఆవేదనను మిల్లర్ల అసోసియేషన్ సంఘం అధ్యక్షులు మార్తా వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, ట్రెజరీ గౌరీ శెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై అజమాయిషీ ఏది

**విద్యాశాఖ ఆదేశాలు బేఖాతర్**

**సెలవుల్లో యధేచ్ఛగా పాఠశాల నిర్వహణ**

**అధికారులు పట్టించుకోని వైనం**

*తుంగతుర్తి 05 ప్రభాతవార్త*



ఒకపక్క దసరా సెలవుల్లో పాఠశాల నడపవద్దంటూ అధికారులు చెప్పుతున్నా మరోపక్క ఈ ఆదేశాలతో మాకేమి పని అంటూ సెలవుల్లో సైతం పాఠశాల నడుస్తున్న సంగతి తుంగతుర్తి మండలంలో నెలకొంది. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ పేరిట తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని క్రిస్టియన్ పాఠశాల జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇదేమంటే మాది క్రిస్టియన్ పాఠశాల మాకు దసరాతో సంబంధం లేదని చెప్పుతున్నారు. క్రిస్టియన్ పాఠశాల అయినప్పటికి అందులో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ క్రిస్టియన్ వాళ్లు కాదు కదా అంటే వారి దగ్గర సమాధానం లేదు. సెలవులు వచ్చాయని సంబరపడుతున్న విద్యార్థులకు పాఠశాల యజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెలవుల్లో పాఠశాల నడవకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.